www.prajapaksham.in
# ప్రజాపక్షం
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్తంభాద్రి భద్రాద్రి
శనివారం | 07 | డిసెంబర్ | 2024
పేజీలు 8

అరుణాంజలి



నీవు ఉన్న క్షణాలు ఆనందమయం
మా ఆశ, శ్వాస నీవై బతికాం
మా నుంచి దూరమై విషాదాన్ని మిగిల్చావు
నీ గమ్యం పేదల అభ్యున్నతి
నీ లక్ష్యం సమసమాజ నిర్మాణం
నీ గమ్యం వైపు నడుస్తూ
నీ లక్ష్యసాధనకు పున:రంకితమవుతూ...

అమరజీవి పోటు ప్రసాద్ గారు
సిపిఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి
జననం : 01-09-1960 మరణం : 27-11-2024

భాష్పాంజలి ఘటిస్తూ...

మాతృమూర్తి: పోటు సక్కుబాయి
సతీమణి : పోటు నిర్మల
కుమారుడు - కోడలు : పోటు రాజా సాత్విక్ - మౌనిక
మరియు కుటుంబ సభ్యులు

సంస్మరణ
ది.08-12-2024 ఆదివారం ఉదయం 10-00 గం॥లకు
స్థలం : ఎస్ఆర్ కళాశాల (పాత మమత మెడికల్ కళాశాల, పువ్వాడ ఆడిటోరియం)
రోటరీ నగర్, ఖమ్మం .
గమనిక : ఇదే కార్డుగా భావించగలరు

# రేపు పోటు ప్రసాద్ సంస్మరణ సభ



**ప్రజాపక్షం/ఖమ్మం :** భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) జిల్లా కార్యదర్శి పలు విద్యార్థి, యువజన, కార్మిక ఉద్యమాలకు నాయకత్వం వహించి ఆకస్మిక మరణం పొందిన పోటు ప్రసాద్ సంస్మరణ సభ ఈనెల ఎనిమిదిన ఆదివారం జరుగుతుందని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ నేడొక ప్రకటనలో తెలిపారు. రోటరీనగర్‌లోని పాత మమత మెడికల్ కళాశాల (ఎస్ఆర్ కళాశాల)లోని పువ్వాడ ఆడిటోరియంలో ఉదయం 10 గంటలకు ప్రారంభమవుతుందని సురేష్ తెలిపారు. ఈ సంస్మరణ సభలో ఏఐటియుసి జాతీయ ప్రధాన కార్యదర్శి, ఏఐఎస్ఎఫ్ మాజీ నేత అమర్‌జిత్ కౌర్ ముఖ్య అతిథిగా పాల్గొంటున్నారని ఆయన తెలిపారు. ఈ సంస్మరణ సభలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని

మిగతా 2లో..

అశ్రునివాళి



అనురాగం, ఆప్యాయత, మంచితనానికి
మారుపేరుగా నిలిచిన
మీ నిష్క్రమణం మాకు తీరని లోటు
మీ జ్ఞాపకాలు మా మదిలో
ఎల్లప్పుడు మెదులుతూనే
ఉంటాయి. మీ పవిత్రాత్మకు
శాంతి చేకూరాలని
భగవంతున్ని ప్రార్థిస్తూ..
శోకతప్త హృదయాలతో...

కీ॥శే॥ గరికపాటి రాఘవయ్య గారు
మరణం : 28-11-2024

కుటుంబ సభ్యులు
సహచరిణి : గరికపాటి వెంకటరత్నమ్మ

కుమార్తెలు - అల్లుళ్లు :
చల్లా సత్యావతి - వెంకటరామారావు
బోయపాటి నాగశిరోమణి - అప్పారావు(లేటు)
మునగాల సంధ్యారాణి - వెంకటేశ్వరరావు

కుమారులు - కోడళ్లు :
గరికపాటి వెంకటరావు-అన్నపూర్ణ
గరికపాటి ఆంజనేయప్రసాద్-నాగమణి
మరియు మనుమలు, మనుమరాండ్రు

పెద్ద కర్మ : ది.08-12-2024 ఆదివారం
స్థలం : మా స్వగృహం సాయిబాబా టెంపుల్ రోడ్, కరుణగిరి ఎదురుగా, కేంద్రీయ విశ్వవిద్యాలయం దగ్గర, ఖమ్మం.

# కలెక్టర్ గారూ.. న్యాయం చేయండి




**ప్రజాపక్షం/మధిర :** ఆనాటి నిజాం కాలంలో తాలూకాగా ఉన్న మధిర గ్రామపంచాయతీలోని ప్రధాన రైల్వే గేటు మెయిన్ రోడ్డు పక్కన బిళ్లకంటి రాములు మొట్టమొదటగా రెండు అంతస్థుల డాబా కట్టి హోటల్ నిర్వహించగా బిళ్ల కంటి రాములు హోటల్ అంటే ఆనాటి వారికి తెలియని వారు ఎవరూ ఉండరు. బిళ్లకంటి రాములు సొంత తమ్ముడు బిళ్లకంటి లక్ష్మయ్య కుమారుడు వారసుడైన బిళ్లకంటి నాగేశ్వరరావు అనలో 21గజాలు కలిగిన రెండు గదుల ఆస్తిని మాత్రమే ఇచ్చారు. రిజిస్ట్రేషన్ హక్కు కలిగిన

మిగతా 2లో..

# నిష్కలంక ప్రజా నాయకుడు పోటు ప్రసాద్

**-సంస్మరణ సభలో బాగం హేమంతరావు**



**ప్రజాపక్షం/ఖమ్మం :** మూడున్నర దశాబ్దాల రాజకీయ జీవితంలో ఏ కళంకం అంటని నిష్కలంక ప్రజా నాయకునిగా సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ పేరొందారని ఆయన మరణం ప్రజా పోరాటాలకు తీరని లోటని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు తెలిపారు. నిస్వార్థంగా పేదల అభ్యున్నతి కోసం ప్రసాద్ పాటు పడ్డారని ఆయన అన్నారు. దివంగత సిపిఐ నేత పోటు ప్రసాద్ సంస్మరణ సభ ఖమ్మం హవేలీ సిపిఐ సమితి ఆధ్వర్యంలో స్థానిక సిటీ ఫంక్షన్ హాల్‌లో జరిగింది. ఏనుగు గాంధీ అధ్యక్షతన జరిగిన సభలో హేమంతరావు మాట్లాడుతూ సంపన్న, రైతు కుటుంబంలో జన్మించిన పోటు ప్రసాద్ కుటుంబం యావత్ కమ్యూనిస్టు పార్టీ కోసం అనేక త్యాగాలు చేసిందని, అనేక ఇబ్బందులను ఎదుర్కొన్నదన్నారు. పోటు ప్రసాద్ తాత, నాయనమ్మ, తండ్రి సాయుధ తెలంగాణ పోరాటంలో కీలక భూమిక పోషించారన్నారు. ప్రసాద్ నాయనమ్మ ఎర్రమ్మను అప్పట్లో తీవ్ర చిత్ర హింసలు పెట్టారని ఆస్తి, కుటుంబాన్ని వదిలి గుంటూరులో తలదాచుకుందన్నారు. కమ్యూనిస్టు ఉద్యమ కుటుంబం నుంచి వారసుడిగా వచ్చిన ప్రసాద్ విద్యార్థి దశలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శిగా బహుముఖ పోరాటాలకు నాయకత్వం వహించారన్నారు. ఖమ్మంలో పిజి కాలేజీ సాధన కోసం జరిగిన ఆందోళనలో ఆయన అగ్ర భాగాన నిలిచారని హేమంతరావు తెలిపారు. ఏఐటియుసి నాయకునిగా సంఘటిత, అసంఘటిత కార్మికుల సంక్షేమం కోసం, హక్కుల కోసం పోరాడారని తెలిపారు. తన పర అనే బేధం లేకుండా యువజన విద్యార్థులను, కార్మికులను సమీకరించి ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రసాద్ కృషి చేశారన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శిగా, కమ్యూనిస్టు పార్టీ విస్తృతికి కృషి చేశారన్నారు. శత వసంత సంబురాలను ఘనంగా నిర్వహించాలని భావించిన ప్రసాద్ ఆకస్మిక మరణానికి గురయ్యారన్నారు. ప్రజా పోరాటాలే ప్రసాద్‌కు సరైన నివాళి అన్నారు. ఈ సభలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్‌రెడ్డి, ఎస్‌కె జానిమియా, జిల్లా కార్యవర్గ సభ్యులు పగడాల మల్లేష్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి నానబాల రామకృష్ణ, సిపిఎం నాయకులు దొంగల తిరుపతిరావు, ఎంఎల్ పార్టీ నాయకులు శిరోమణి, శ్రీనివాసరావు, సిపిఐ, ఏఐటియుసి నాయకులు పి. మోహన్‌రావు, జాకీర్, అక్రం, ఆముదాల వెంకన్న, ఉపేందర్ పాల్గొన్నారు.

# పోటు ప్రసాద్ ధన్యజీవి

**- సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్**
**- వరంగల్ క్రాస్‌రోడ్డులో ఘనంగా సంస్మరణ సభ**





**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్:** తనతుది శ్వాస విడిచే వరకు కమ్యూనిస్టుగా కడదాక కొనసాగిన కామ్రేడ్ పోటు ప్రసాద్ ధన్యజీవి అని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ అన్నారు. శుక్రవారం ఖమ్మం రూరల్ మండలంలోని వరంగల్‌క్రాస్‌రోడ్డులో గల సిపిఐ కార్యాలయంలో మండల పార్టీ ఆధ్వర్యంలో సంస్మరణసభను నిర్వహించారు. తొలుత డిబిఆర్ సర్కిల్ వద్ద ఏర్పాటు చేసిన పోటు చిత్రపటానికి సిపిఐ శ్రేణులు పూలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం వెంపటి సురేందర్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో దండి మాట్లాడారు...ఇంత త్వరగా తమను విడిచి వెళతారని కలలో కూడా ఊహించుకోలేదని భవోద్వేగానికి లోనయ్యారు. నిరంతరం కమ్యూనిస్టు పార్టీ బలోపేతం, కార్యకర్తల సమస్యలపై శ్రమించే గొప్ప నాయకుడ్ని కోల్పోవడం బాధాకరం అన్నారు. కానీ ఓ కమ్యూనిస్టు నాయకునిగా ఆయన ఆకరి మజిలీలో దక్కిన గౌరవం ఎంతో గొప్ప నీరాజనంగా కొనియాడారు. ఆయన ఆశయ సాధన కోసం కృషి చేసిన నాడే మనం ఇచ్చే ఘనమైన నివాళి అవుతుందన్నారు. అలాగే పలువురు నాయకులు, కార్యకర్తలు, సంఘాల సభ్యులు పోటుతో ఉన్న సాన్నిహిత్యాన్ని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు సిద్దినేని కర్ణకుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు మిడకంటి చిన్న వెంకట్‌రెడ్డి, గిరిజనసమైక్య రాష్ట్ర నాయకులు అజ్మీర రామ్మూర్తినాయక్, సిపిఐ జిల్లా సమితి సభ్యులు చెరుకుపల్లి భాస్కర్, పగిళ్ల వీరభద్రం, యడ్లపల్లి శంకరయ్య, బానోతు రాంకోటి, ఏదులాపురం సొసైటీ డైరెక్టర్ పాసంగుల చంద్రావు, మండల కార్యదర్శి పుచ్చకాయల సుధాకర్, మండల సమితి సభ్యులు రాయల అప్పయ్య, దండి రంగారావు, వెన్నం భాస్కర్, బానోతు రామ్మూర్తినాయక్, చిట్టెంశెట్టి ధనమూర్తి, బానోతు జగన్, గూడా బాబిరెడ్డి, పాల్తీ శ్రీను, వెంపటి రాము, మేళ్లచెర్వు రవి, బానోతు గడ్డానాయక్, దేవా, కళ్లెం వీరయ్య, అంగడాల మల్లిఖార్జున్, ఏఐటీయూసీ జిల్లా నాయకులు మోహన్‌రావు, మండల నాయకులు రావుల శ్రీను, టేను శ్రీను, మేళ్లచెర్వు గురవయ్య, ఆరెంపుల సతీష్, ఏవైఎఫ్ యువజన సంఘం సభ్యులు మామిండ్ల శ్రీనాథ్‌రెడ్డి, గణపరపు ఉపేందర్, మిరియాల నరుణ్‌తేజ్, మేళ్లచెర్వు సాయి, రెబ్బగొండ్ల గోపి తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక పక్షపాతి పోటు ప్రసాద్

**-ఈయు నేత అప్పారావు**



**ప్రజాపక్షం/ఖమ్మం :** సుదీర్ఘ కాలం ఏఐటియుసి నాయకునిగా, సంఘటిత, అసంఘటిత కార్మికుల కోసం పనిచేసిన పోటు ప్రసాద్ కార్మిక పక్షపాతి అని ఆర్టిసి ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి పాటి అప్పారావు తెలిపారు. తుది శ్వాస వరకు కార్మిక హక్కుల కోసం, సంక్షేమం కోసం కృషి చేసిన ప్రసాద్ ధన్యజీవి అని ఆయన తెలిపారు. పోటు ప్రసాద్ సంస్మరణ సభ ఆర్టిసి ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో ఈయు కార్యాలయంలో రీజినల్ కార్యదర్శి రమేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సభలో అప్పారావు మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచి ప్రగతిశీల భావాలతో పనిచేసిన ప్రసాద్ ఏఐటియుసి నాయకునిగా పలు ఉద్యమాలకు నాయకత్వం వహించారన్నారు. ప్రధానంగా ఆర్టిసి సమ్మె కాలంలో ఆయన కార్మిక వర్గానికి దన్నుగా నిలిచారని ఆయన తెలిపారు. కార్మిక వర్గం ఏ సమస్యపై పోరాడినా ఆయన ముందు వరుసలో నిలిచేవారని, అత్యుత్తమ పోరాట పటిమను కనబర్చిన నేతగా పోటు ప్రసాద్ వినతికెక్కారని అప్పారావు తెలిపారు. ఆయన సంస్మరణ వేళ ఆయన ఆశయ సాధనకు పునరంకితమవ్వాలని అప్పారావు స్పష్టం చేశారు. ఈ సభలో ఎంప్లాయీస్ యూనియన్ మహిళా నాయకురాలు కె. అరుణమ్మ, రీజినల్ వర్కింగ్ ప్రెసిడెంట్ బొల్లికొండ వెంకన్న, రీజినల్ అధ్యక్షులు గుడిబోయిన శ్రీనివాస్, ఖమ్మం డిపో అధ్యక్షులు దేశబోయిన జగన్నాథం, డిపో కార్యదర్శి బేతంపూడి బుచ్చిబాబు తదితరులు పాల్గొన్నారు.

# రేపు పోటు ప్రసాద్ సంస్మరణ సభ

(మొదటిపేజీ తరువాయి)

సాంబశివరావు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, సిపిఐ సీనియర్ నాయకులు పువ్వాడ నాగేశ్వరరావు, సిపిఐ జాతీయ నాయకులు కె. రామకృష్ణ (ఏపి సిపిఐ కార్యదర్శి), చాడ వెంకటరెడ్డి, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, మాస్‌లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు లు పాల్గొంటారన్నారు. ఈ సంస్మరణ సభలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గా ప్రసాద్, ఎంఎల్‌సీ తాతా మధు, సిపిఐ(ఎంఎల్) ఎన్డి రాష్ట కార్యదర్శి సాధినేని వెంకటేశ్వరరావు, సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్‌కె సాబీర్ పాషా, టిడిపి నాయకులు వాసిరెడ్డి రామనాథం, సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ ఛైర్మన్ మహ్మద్ మౌలానా, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి. అయోధ్య, వివిధ పార్టీల నాయకులు రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొంటారని సురేష్ తెలిపారు.

# కలెక్టర్ గారూ.. న్యాయం చేయండి

(మొదటిపేజీ తరువాయి)

ఈ రెండు గదులను బిళ్లకంటి నాగేశ్వరరావు గత కొన్నేళ్లుగా షాపులుగా కొనసాగించుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ప్రధాన దక్షిణ మధ్య రైల్వే ట్రాక్‌కు పక్కన ఉండటంతో ఇటీవల రైల్వే మూడవలైన్ కోసం నలుగురు వాటాదారులుగా ఉన్న డాబాలో బంధువులైన ముగ్గురు వాటాదారులకు చెందిన కొంత స్థలాన్ని తీసుకుని స్థలంతో పాటు పాత బిల్డింగ్ కావటంతో పడిపోయే ప్రమాదం ఉందని బిల్డింగ్ మొత్తాన్ని రైల్వే అధికారులు నష్టపరిహారం చెల్లించారు. ఈ డాబాలో రిజిస్ట్రేషన్ హక్కు కలిగిన నాల్గొవ వాటాదారునిగా ఉన్న నాకు బిల్డింగ్ మొత్తానికి చెల్లించిన నగదులో 21గజాల గల రెండు గదులకు రావాల్సిన నష్టపరిహారాన్ని బంధువులైన ముగ్గురు వాటాదారులు ఇవ్వకుండా పంచుకున్నారని, బిల్డింగ్ మొత్తం మాదే అని వారి వద్ద ఉన్న పాత రిజిస్ట్రేషన్ దస్తావేజులను సర్వేకు వచ్చిన అధికారులకు చూపిస్తూ నోటీసులు రాకుండా, నాకు ఎటువంటి విషయాలను తెలియకుండా జాగ్రత్త పడి అధికారులను తప్పుదొవ్వ పట్టించి నాకు న్యాయంగా రావాల్సిన నష్టపరిహారాన్ని కాజేసి నా కుటుంబాన్ని రోడ్డు మీద పడేలా చేసి తీవ్ర అన్యాయం చేశారని బాధితుడు నాగేశ్వరరావు తన ఆవేదన వ్యక్తం చేశాడు. ఇటీవల డాబాను తొలగించేందుకు రైల్వే అధికారులు మార్కింగ్ చేసి స్వాధీనం చేసుకోగా ఈవిషయం తెలుసుకుని ముగ్గురు వాటాదారులను అడుగగా మాకు ఎటువంటి సంబంధం లేదని చెప్పుతున్నారని, షాపులు కూలిపోతే కట్టుకోలేని పేద కుటుంబం నాదని తెలిపాడు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి దీనిపై తగిన విచారణ జరిపించి నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకుని నా కుటుంబానికి న్యాయం చేయాలని బాధితుడు నాగేశ్వరరావు కోరుతున్నాడు.

## గరికపాటి బ్రదర్స్‌కు వద్దిరాజు పరామర్శ



**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్:** శ్రీసిటీ చైర్మన్ గరికపాటి వెంకట్రావు, విఎ డెవలర్స్ చైర్మన్ గరికపాటి ఆంజనేయప్రసాద్‌ను రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర శుక్రవారం పరామర్శించారు. ఇటీవల వారి తండ్రి రాఘవయ్య మరణించిన విషయాన్ని తెలుసుకుని, ఖమ్మంరూరల్ మండలం పోలేపల్లి పంచాయతీపరిధిలోని భద్రాద్రి కాలనీలో గల నివాసం వద్ద ఏర్పాటు చేసిన చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ బిఆర్ఎస్ ఇంఛార్జ్ తాళ్లురి జీవన్‌కుమార్, ఫ్రీలెన్స్ విలేకరి రామిశెట్టి విజేత, శ్రీసిటీ ఎంప్లాయిస్ కోట గోపాల్‌రెడ్డి, వున్నం రమేష్, విజయ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మధిరలో దొంగ అరెస్టు

**- రూ8.68లక్షల సొత్తు స్వాధీనం**
**- విలేకరుల సమావేశంలో వైరా ఎసిపి రెహమాన్**



**ప్రజాపక్షం/ మధిర :** మధిరలో గత కొన్నిరోజులుగా వరుస దొంగతనాలతో ప్రజలను హడలెత్తించిన దొంగను అరెస్టు చేసినట్లు వైరా ఎసిపి రెహమాన్ తెలిపారు. శుక్రవారం సిఐ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలను వెల్లడించారు. మడుపల్లికి చెందిన గోపి అనే వ్యక్తి గత కొన్ని రోజులుగా మధిర పట్టణం, పరిసర ప్రాంతాల్లో వరుస దొంగతనాలకు పాల్పడినట్లు నిందితున్ని అదుపులోకి తీసుకుని విచారించగా ఒప్పుకున్నట్లు తెలిపారు. నిందితుడి నుండి 150గ్రాముల బంగారం, 200 గ్రాముల వెండి, రూ.2లక్షల నగదు సుమారు రూ.8.68లక్షల సొత్తును రికవరీ చేసినట్లు తెలిపారు. వరుస దొంగతనాలకు పాల్పడిన దొంగను చాకచాక్యంగా వ్యవహరించిన పట్టుకుని రిమాండ్ చేసిన టౌన్ ఎస్సై సంధ్యను, సహకరించిన కానిస్టేబుల్స్, హోంగార్డులకు రివార్డులను అందించి అభినందించారు. ఈ సమావేశంలో మధిర సిఐ మధు, టౌన్ ఎస్సై సంధ్య, ఇతర సిబ్బంది ఉన్నారు.

## లైంగిక దాడి కేసులో పదేళ్లు జైలు శిక్ష

**ప్రజాపక్షం/ఖమ్మం లీగల్ :** మైనర్ బాలికపై లైంగిక దాడి కేసులో నిందితుడు బానోత్ దీప్లాకు పదేళ్లు జైలుశిక్ష, రూ. 5వేల జరిమానా విధిస్తూ ఖమ్మంజిల్లా ఫోక్స్ 2 ఇంచార్జి న్యాయాధికారి కె. ఉమాదేవి శుక్రవారం తీర్పునిచ్చారు. కేసు వివరాల్లోకి వెళితే... 2021 ఆగస్టు 25న దీప్లా మైనర్ బాలికకు మాయ మాటలు చెప్పి ఇంట్లోకి తీసుకునిపోయి లైంగిక దాడికి పాల్పడ్డాడని నేలకొండపల్లి పోలీస్ స్టేషన్‌లో బాధితురాలి బంధువులు ఫిర్యాదు చేశారు. ఫోక్సో చట్టం క్రింద కేసు నమోదు చేసిన పోలీసులు అరెస్టు చేసి చార్జ్‌షీట్ దాఖలు చేశారు. కేసును విచారించిన న్యాయాధికారి నేరం రుజువు కావడంతో పైవిధంగా తీర్పునిచ్చారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా ఎండి ఇర్షాద్ , లైజన్ అధికారిగా శ్రీనివాస్, హోంగార్డ్ చిట్టిబాబు సహకరించారు.

# ఇందిరమ్మ ఇండ్ల యాప్‌పై అవగాహన కల్పించాలి

**-దరఖాస్తు విచారణ ప్రక్రియ ప్రారంభించాలి**
**-ఇందిరమ్మ ఇండ్లపై అధికారులతో కలెక్టర్ సమీక్ష**




**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ఇందిరమ్మ ఇండ్ల యాప్ పై క్షేత్ర స్థాయి అధికారులకు సంపూర్ణ అవగాహన కలిగేలా శిక్షణ ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అధికారులతో ఇందిరమ్మ ఇండ్ల యాప్‌పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం నుండి జిల్లాకు ఇందిరమ్మ ఇండ్ల యాప్ అందిందని, లాగిన్ ఐడిలు ఇచ్చారని కలెక్టర్ తెలిపారు. మండల స్థాయిలో తహసీల్దార్లు, ఎంపిడివోలు, ఎంపివోలు, ఏపివోలు, మున్సిపల్ కమిషనర్లకు శిక్షణ నిచ్చి వారి ద్వారా పంచాయతీ కార్యదర్శులు, వార్డు అధికారులకు శిక్షణ ఏర్పాట్లు చేయాలన్నారు. జిల్లాలో ప్రజాపాలన కార్యక్రమం క్రింద స్వీకరించిన దరఖాస్తుల్లో 357869 దరఖాస్తులు ఇండ్ల నిమిత్తం వచ్చినట్లు తెలిపారు. ఇందులో అత్యధికంగా ఖమ్మం నగర పాలక సంస్థ పరిధిలో 53990 దరఖాస్తులు అందినట్లు కలెక్టర్ తెలిపారు. రోజుకొక అధికారిచే కనీసం 40 దరఖాస్తుల పరిశీలన లక్ష్యంగా చేపట్టి ఈనెల 20లోగా దరఖాస్తుల విచారణ పూర్తయ్యేలా కార్యాచరణ చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో శిక్షణ సహాయ కలెక్టర్ మృణాల్ శ్రేష్ట, డిఆర్‌వో రాజేశ్వరి, జెడ్పిసిఈవో దీక్షారైనా, డిఆర్‌డివో సన్యాసయ్య, డిపివో ఆశాలత, హౌజింగ్ ఈఈ శ్రీనివాసరావు, కలెక్టరేట్ సూపరింటెండెంట్ కె. శ్రీనివాసరావు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంబేడ్కర్ వర్థంతి



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డా॥ బాబాసాహెబ్ అంబేడ్కర్ 68వ వర్థంతిని ఘనంగా నిర్వహించారు. అంబేడ్కర్ వర్థంతి సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం సంజీవరెడ్డి భవన్‌లో ఆయన చిత్ర పటానికి కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గా ప్రసాద్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని రచించి పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి కృషి చేసిన మహనీయుడు అంబేడ్కర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టియుసి జిల్లా అధ్యక్షులు కొత్తా సీతారాములు, జిల్లా మహిళా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, కార్పొరేటర్లు దుద్దుకూరు వెంకటేశ్వరరావు, మలీదు వెంకటేశ్వరరావు, లకావత్ సైదులు, బొందయ్య, సయ్యద్ గౌస్, ముజాహిద్ హుస్సేన్, మొక్కా శేఖర్ గౌడ్, వడ్డెబోయిన నర్సింహారావు, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



**బిఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో...**

భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డా॥ బిఆర్ అంబేడ్కర్ 68వ వర్థంతిని బిఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. అంబేడ్కర్ వర్థంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి ఎంపి వద్దిరాజు రవిచంద్ర, ఎంఎల్‌సి, జిల్లా అధ్యక్షులు తాతా మధుసూదన్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశం కోసం ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంఎల్‌ఏ కొండబాల కోటేశ్వరరావు, డిసిసిబి మాజీ ఛైర్మన్ కూరాకుల నాగభూషణం, ఖమ్మం నగర అధ్యక్షులు పగడాల నాగరాజు, బెల్లం వేణుగోపాల్, తాళ్లూరి జీవన్‌కుమార్, కార్పొరేటర్ దండా జ్యోతిరెడ్డి, శీలంశెట్టి వీరభద్రం, తాజుద్దీన్, డోకుపర్తి సుబ్బారావు, గుండ్లపల్లి శేషగిరిరావు, పగడాల నరేందర్, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగం అభివృద్ధికి పరిశ సీతారత్నం ట్రస్ట్ సేవలు అభినందనీయం

**తెమ్మలపల్లి హైస్కూల్ హెచ్‌ఎం రాజశేఖర్**

**ప్రజాపక్షం/కొణిజర్ల :** విద్యారంగం అభివృద్ధికి పరిశ సీతారత్నం ట్రస్ట్ చారిటబుల్ సేవలు అభివనందనీయమని తుమ్మలపల్లి హైస్కూల్ ఉపాధ్యాయులు వి రాజశేటఖర్ అన్నారు. మండల పరిదిలోని తుమ్మలపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం 15 కుర్చీలు ప్రధానోపాధ్యాయుల అభ్యర్థన మేరకు సమకూర్చగా అనుమోలు నాగేశ్వరరావు అందజేశారు. ఈసందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతు స్రీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు పరిశ పుల్లయ్య చదువులో ఆసక్తి ఉండి ఆర్థిక ఇబ్బందులతో చదువుకోలేని వారికి ఆర్థికంగా తోడ్పాటునందించి ఎంతో మందిని ఉన్నత చదువులు చదువుకునేందుకు దోహదపడుతున్నారని అన్నారు. మనం ఎంత పెట్టుబడి పెడితే ఎంత లాభం వస్తుంది అనుకునే ఈరోజుల్లో పేద విద్యార్థుల ఉన్నత చదువులకోసం ఎంతో తపన పడుతున్న పుల్లయ్యగారి సేవలు చిరస్మరణీయం అని అన్నారు. ఒక ఉపాధ్యాయుడిగా పదవీ



విరమణ చేసిన ఆయన విద్య పట్ల స్పందిస్తున్న తీరు నిజంగా ఎంతో గొప్పదని కొనియాడారు. ఇలాంటివారు వలన ఎంతోమంది చదువుకు దూరమవుతున్న విద్యార్థులు చదువుల్లో కొనసాగుతున్నారని అన్నారు. విద్యా రంగంపై ఆయనకున్న మక్కువ వెలకట్టలేనిదని తెలిపారు. చదువు విలువ తెలిసిన ఆయనకు మనం ఎమిచ్చినా తక్కువేనని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో అనుమోలు గాయత్రి , మైలవరపు పుల్లారావు , నల్లా సాయిబాబు , ఉపాధ్యాయులు రమేష్ , సత్యనారాయణ , హరీష్ , పద్మ , భద్రయ్య, ఉపేంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ 68వ వర్థంతి

**-పూలమాల వేసి నివాళులర్పించిన సండ్ర**

**ప్రజాపక్షం/సత్తుపల్లి :** భారత రాజ్యాంగ నిర్మాత డా.బీఆర్ అంబెద్కర్ 68వ వర్దంతిని మండల పరిధిలోని కిష్టారంలోని అంబెద్కర్ కాలనీలో మాజీ ఎంపిటీసి పాలకుర్తి సునితరాజు ఆద్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మాజీ ఎంఎల్ఏ సండ్ర వెంకటవీరయ్య హాజరై అంబెద్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి ఘన నివాళ్ళులర్పించారు. అనంతరం సండ్ర మాట్లాడుతూ సత్తుపల్లి పట్టణంలో అంబెద్కర్ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేసే అదృష్టం మీ అందరి వల్ల తనకి దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో మామిళ్ళపల్లి కృష్ణయ్య, కొడిమెల అప్పారావు, మాజీ ఎంపిటిసిలు పాలకుర్తి సునీత, మోదుగు పుల్లారావు, వీస్సంపల్లి వెంకటేశ్వరరావు, కూసంపూడి రామారావు, శీలపురెడ్డి హరికృష్ణారెడ్డి, దొడ్డా శంకర్‌రావు, పాలకుర్తి రాజు, గుర్రాల సురేష్, నరేంద్ర, దామోదర్‌రెడ్డి, సూర్యప్రకాష్‌రెడ్డి, దుగ్గిదేవర వెంకటలాల్, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ప్రభుత్వం సూచించిన విధంగా విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని రఘునాథపాలెం తహసీల్దార్ లూథర్ విల్సన్ తెలిపారు. శుక్రవారం తహసీల్దార్ లూథర్ విల్సన్ రఘునాథపాలెంలోని మైనార్టీ బాలికల పాఠశాలను సందర్శించారు. విద్యార్థులకు అందించే భోజనాన్ని మండల వైద్యాధికారి రమేష్‌తో కలిసి పరిశీలించారు. విద్యార్థినిలతో కలిసి వారు భోజనం చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థులకు విద్యతో పాటు నాణ్యమైన భోజనాన్ని అందించేందుకు చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ప్రభుత్వం సూచించిన విధంగా మెనూ ప్రకారం విద్యార్థులకు ప్రతి రోజు నాణ్యమైన భోజనాన్ని అందించాలని పాఠశాల సిబ్బందికి సూచించారు. అదేవిధంగా సోషల్ వెల్ఫేర్ బాయ్స్ హాస్టల్‌లో తహసీల్దార్ లూథర్ విల్సన్ శుక్రవారం రాత్రి బస చేశారు. అక్కడ విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలను పరిశీలించారు.

# సెల్ మార్ట్‌ను ప్రారంభించిన తుమ్మల యుగంధర్



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ఖమ్మం నగరంలోని నెహ్రూ నగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన మహా సెల్ మార్ట్‌ను కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు డా॥ తుమ్మల యుగంధర్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినియోగదారులకు నాణ్యమైన పరికరాలు అందించి వారి అభిమానాన్ని చూరగొనాలని తుమ్మల యుగంధర్ తెలిపారు. ఈ సందర్భంగా షాపు యజమాని షేక్ మోసిన్‌ను తుమ్మల యుగంధర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ బిజి క్లెమెంట్, దండా పుల్లయ్య, షేక్ మదార్, కాంపాటి వెంకన్న, సురేష్‌బాబు చౌదరి, గౌస్, మౌలానా, రాజా, నాగులమీరా, ఫరీద్‌బాబా, బోదన్ సాబ్, అఫ్జల్, తాజుద్దీన్, రెహ్మాన్ తదితరులు పాల్గొన్నారు.

# కోటపాడులో అంబేడ్కర్ వర్థంతి



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** భారత రాజ్యాంగ నిర్మాత, డా॥ బిఆర్ అంబేడ్కర్ 68వ వర్థంతిని రఘునాథపాలెం మండలంలోని కోటపాడు గ్రామంలో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం అంబేడ్కర్ వర్థంతి సందర్భంగా గ్రామంలోని అంబేడ్కర్ విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే ధ్యేయంగా డా॥ బిఆర్ అంబేడ్కర్ రాజ్యాంగాన్ని రచించారన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుడు నాగులమీరా, టి. పీరయ్య, లక్ష్మి నారాయణ, తడికమళ్ల బాబు, వెంకయ్య, ఉపేందర్, నరేష్, నవీన్, ఉప్పలి, యశోద, జ్యోతి, నాగమణి, భాగ్యమ్మ, రావులమ్మ, ఝాన్సీ పాల్గొన్నారు.

# వంగూరి మోసయ్యకు నివాళి



**ప్రజాపక్షం/ తల్లాడ :** తల్లాడ మండలం నూతనకల్‌లో సిపిఎం సానుభూతిపరుడు వంగూరి మోసయ్య అనారోగ్యం కారణంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మాదినేని రమేష్ మృతదేహాన్ని సందర్శించి జెండా కప్పి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తన చిన్ననాటి నుండి పార్టీ అభివృద్ధి కోసం ఎత్తిన జెండా దించకుండా తన చివరి శ్వాస వరకు పని చేశారని, వారి ఆశయ సాధన కోసం పనిచేయటమే వారికి ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు. నివాళులర్పించిన వారిలో సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి సేలం సత్యనారాయణరెడ్డి, మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వరరావు, కళ్యాణపు కృష్ణయ్య, దారెల్లి కృష్ణయ్య, వంగూరి కిరణ్, నర్సింహారావు, గోడ్ల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాఘవులు మృతికి కాంగ్రెస్ నివాళి



**ప్రజాపక్షం/ తల్లాడ :** తల్లాడ మండలంలోని అన్నారుగూడెంలో మాజీ సర్పంచ్ పుచ్చకాయల రాఘవులు శుక్రవారం మృతి చెందారు. ఈ విషయం తెలుసుక్ను కాంగ్రెస్ పార్టీ నాయకులు కొమ్మినేని వెంకటేశ్వరరావు, కెవి. పొన్నం కృష్ణయ్య, గోవిందు శ్రీనివాసరావు తదితరులు ఆయన మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. నివాళులర్పించి వారిలో పులివెంకటనర్సయ్య, బొమ్మగాని రామనాథం, కోసూరు వెంకటేశ్వర్లు, ముస్లీం మైనార్టీ సెల్ నాయకులు షేక్.యాకుబ్ పాషా, గోవిందు సురేష్‌నారాయణ తదితరులు ఉన్నారు.

# అంబేద్కర్‌కు ఘన నివాళి

**ప్రజాపక్షం/ ఎర్రుపాలెం :** రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బిఆర్.అంబేద్కర్ 68వ వర్థంతి కార్యక్రమాన్ని మండల తహశీల్దార్ కార్యాలయంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. తహశీల్దార్ మన్నె ఉషాశారద సిబ్బందితో కలిసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో ఆర్‌ఐలు ఎస్ రవికుమార్, బి.రాజశేఖర్, యుడిసి అభిరామ్, నరేష్, శేషయ్య, జాని, షఫీ, వెంకటేశ్వరరావు, వరలక్ష్మి మాజీ వైస్ ఎంపిపి రామకోటయ్య తదితరులు పాల్గొన్నారు.

## రుణమాఫీపై సర్వే చేసిన రైతు సంఘం



**ప్రజాపక్షం/ తల్లాడ :** తెలంగాణ రైతు సంఘం తల్లాడ మండల కమిటీ ఆధ్వర్యంలో మండలంలో పలు చోట్ల రుణమాఫీపై సర్వే చేయడం జరిగింది. ఈసందర్భంగా అనేక సమస్యలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మాదినేని రమేష్ పాల్గొని మాట్లాడారు. రుణమాఫి కాని రైతులందరూ ముఖ్యమంత్రికి పోస్టు కార్డు ద్వారా ఉత్తరం రాసి తెలియచేయాలని అన్నారు. రుణమాఫీ పూర్తి చేయకుండానే సంబరాలు చేయటం విడ్డూరంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సంఘం నాయకులు సేలం సత్యనారాయణరెడ్డి, రైతు సంఘం మండల అధ్యక్షులు కళ్యాణపు కృష్ణయ్య, అయినాల రామలింగేశ్వరరావు, కర్లకంటి శ్రీనివాసరావు, దారెల్లి కృష్ణయ్య పాల్గొన్నారు.

## బిఆర్ అంబేద్కర్‌కు ఘన నివాళి



**ప్రజాపక్షం/అన్నపురెడ్డిపల్లి:** అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అశ్వారావుపేట ఎంఎల్ఏ జారే ఆదినారాయణ పాల్గొన్నారు. అన్నపురెడ్డిపల్లి ప్రధాన సెంటర్‌లో ఉన్నటువంటి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘ నాయకులు రుంజ శ్రీనివాసరావు, చల్లా పుల్లయ్య, యాదాల వెంకటేశ్వర్లు, చల్లా రమేష్, మండల విద్యాశాఖ అధికారి ఆనంద్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు వనమా గాంధీ, పరసా వెంకటేశ్వర్లు, బాణావతు భీముడు, వేముల రమణ, యువజన అధ్యక్షులు వేముల రమేష్, చల్ల లక్ష్మణరావు, దుబ్బాకుల రాము, అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కస్తూర్బా గాంధీ పాఠశాల భవనానికి శంకుస్థాపన



**ప్రజాపక్షం/అన్నపురెడ్డిపల్లి:** అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో ఉన్నటువంటి కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల కళాశాల ప్రాంగణంలో అదనపు భవనమును నిర్మించుట కొరకు శంకుస్థాపన కార్యక్రమంను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే జారే ఆదినారాయణ శిలాఫలకం ముందు కొబ్బరికాయను కొట్టి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కస్తూర్బా గాంధీ పాఠశాల డిఇసిఒ అన్నామని మండల విద్యాశాఖ అధికారి ఆనంద్, ఏఈ దుర్గప్రసాద్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వనమా గాంధీ, పర్సా వెంకటేశ్వర్లు, బాణావతు భీముడు, మండల నాయకులు అధ్యక్షులు వేముల నరేష్, యువజన నాయకులు నాగేంద్ర బాబు, వేణు, పూర్ణ, రాజాలాలు, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌ను గద్దె దింపాల్సిందే..



**ప్రజాపక్షం–నేలకొండపల్లి :** కాంగ్రెస్ ప్రభుత్వం గద్దె దించాల్సిందేనని బీజేపీ మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ పిలుపునిచ్చారు. కాంగ్రెస్ మోసపూరిత వాగ్దానాల పై శుక్రవారం మండలం లో వివిధ గ్రామాలలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...కాంగ్రెస్ అధికారం కోసం ఆరు గ్యారంటీలు, 66 అబద్ధాలు చెప్పారని అన్నారు. ప్రజలకు ఇంటింటికి వెళ్లి వారి మోసాలను తెలియజేస్తామని పేర్కొన్నారు. మారింది పాలన కాదని...పాలకులు మాత్రమేనని అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాల్సిందేనని లేకుంటే వదిలేది లేదన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని సూచించారు. అనంతరం పలు చోట్ల అంబేద్కర్ విగ్రహాంకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు భువనాసి దుర్గారావు, కొండ హర్ష, ఇస్లావత్ నాగేశ్వరరావు, యం.రమేష్, రామకృష్ణ, గెల్లా సాయి, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ వర్ధంతి



**ప్రజాపక్షం/ ఎర్రుపాలెం :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 68వ వర్ధంతి వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. రైల్వే కూడలిలోని అంబేద్కర్ విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో బండారు నర్సింహారావు, శీలం శ్రీనివాస్‌రెడ్డి, మల్లెల లక్ష్మణరావు, జంగా ప్రసాద్‌రెడ్డి, అనుమోలు కృష్ణారావు, జాని, మొగిలి అప్పారావు, గుర్రాల పుల్లారెడ్డి, దేవరకొండ అనీల్, దేవర కొండ శ్రీను, నంద్రు జనార్ధన్, బాబురావు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పోలీసుశాఖలో హోంగార్డుల సేవలు కీలకం

**పోలీసు కమిషనర్ సునీల్‌దత్**





**ప్రజాపక్షం / ఖమ్మం క్రైం :** పోలీసుశాఖలో హోంగార్డుల సేవలు కీలకమని పోలీసు కమిషనర్ సునిల్‌దత్ కొనియాడారు. 62 వ హోంగార్డు ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్థానిక పోలీస్ పెరడ్ గ్రౌండ్‌లో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పోలీసులతో సమానంగా నిరంతరం విధులు నిర్వహిస్తూ హోంగార్డులు అందిస్తున్న సేవలను అభినందించారు. ఇటీవల సంభవించిన వరదలకు కొందరు హోంగార్డ్ ఆఫీసర్లు, సిబ్బంది ఇల్లు దెబ్బతిని కుటుంబాలు ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ అంకితభావంతో సమాజసేవలో నిమగ్నమైయ్యారని అన్నారు. సాధరణతో పాటు క్లిష్టమైన విధులను సైతం నిబద్ధతతో నిర్వహిస్తూ పోలీసుశాఖలో కీలకంగా మారారన్నారు. శాంతిభద్రతలు, ప్రజారక్షణలో సేవలు అందించడంతో పాటు తమిళనాడు, కేరళ, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, చత్తీస్‌గడ్ రాష్ట్రాలో జరిగిన ఎన్నికల్లో విధులు నిర్వహించి ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారని కొనియాడారు. నిత్యం క్రమశిక్షణతో మెలుగుతూ పోలీసుల ప్రతిష్ఠను మరింత పెంచేలా విధులు నిర్వహించాలని సూచించారు. తోలుత సాయుధ హోంగార్డు ప్లాటూన్ల నుంచి గౌరవవందనం స్వీకరించారు. అనంతరం హోంగార్డులకు స్పోర్ట్ మీట్ నిర్వహించి విజేతలకు జ్ఞాప్తికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపిలు నరేష్ కుమార్, ప్రసాదరావు, ఏఆర్ అడిషినల్ డిసిపి కుమారస్వామి, ఏసీపీలు సాంబరాజు, సునీల్‌సింగ్, నర్సయ్య, హోంగార్డు ఆర్ఐ సురేష్, శ్రీశైలం, అప్పలనాయుడు పాల్గొన్నారు.

# కేసీఆర్ ప్రభుత్వం లేని లోటు స్పష్టంగా కనిపిస్తుంది..

**-కాంగ్రెస్ పార్టీ సంవత్సర కాలంలో ప్రజలకు ఒరిగిందేం లేదు**
**-మాజీ ఎంఎల్ఏ సండ్ర వెంకటవీరయ్య**
**- అంబేద్కర్ చిత్ర పటానికి ఘన నివాళ్ళులర్పించిన సండ్ర**





**ప్రజాపక్షం/సత్తుపల్లి :** రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం లేని లోటు స్పష్టంగా కనిపిస్తుందన్నారు సత్తుపల్లి నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు సండ్ర వెంకటవీరయ్య. మండల పరిధిలోని కిష్టారం గ్రామంలో మృతి చెందిన పిల్లి పీరయ్య, పిల్లి లక్ష్మయ్య, కడారి సుందర్‌రావులకు మంజూరైన రూ. 2లక్షల ప్రమాద బీమా చెక్కులను శుక్రవారం కుటుంబ సభ్యులకు అందజేశారు సండ్ర వెంకటవీరయ్య. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ జండా పేద ప్రజలకు అండ అన్నారు. పార్టీ కార్యకర్తలను పార్టీ అవసరాలకు వాడుకుని వదిలేయకుండా వారి కష్టాలలో సైతం తోడుండాలనే దృఢ సంకల్పంతో బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వం అందించి తద్వారా ప్రమాద బీమాను అందించిందన్నారు. నేడు ఆ సభ్యత్వం కొన్ని వందల కుటుంబాలలో వెలుగులు నింపుతుందన్నారు. ఒక్క కిష్టారంలోనే సుమారు 10 మంది మృతి చెందగా వారిలో 8 మందికి ప్రమాద బీమ చెక్కులు అందించామన్నారు. మరో ఇద్దరికి త్వరలోనే వస్తాయన్నారు. కాంగ్రెస్ పార్టీ సంవత్సర కాలం చేసిన ప్రజాపాలనపై ప్రజలే చర్చించుకుంటున్నారని, కేసీఆర్ లేని లోటు స్పష్టంగా కనిపిస్తుందన్నారు. రాష్ట్రంలో దర్నా చౌక్ గురించి మాట్లాడిన నాయకులు నేడు అధికారంలోకి వచ్చిన అనంతరం ధర్నా చౌక్‌ను కొనసాగించకుండా, ,నేడు అక్రమ గృహనిర్బంధాలు చేయటం వారి పిరికితనానికి నిదర్శనమన్నారు. ప్రజలను మభ్యపెట్టి కేసీఆర్ కంటే బిన్నమైన పాలనను అందిస్తామన్న కాంగ్రెస్ నాయకులు నేడు పూర్తిగా విఫలమైనారని అందుకు సాక్ష్యం ప్రజలనే అడగాలని హితవు పలికారు సండ్ర. కొందరు సోషల్ మీడియా తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని తానెప్పటికి కేసీఆర్ నాయకత్వంలోనే పనిచేస్తానన్నారు.

**పలు కుటుంబాలకు ఆర్ధిక సాయమందించిన సండ్ర....**

గత నాలుగు రోజుల క్రితం కిష్టారం వై జంక్షన్ వద్ద జరిగిన ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స అనంతరం ఇంటికి చేరుకున్న బాదితులను సండ్ర పరామర్శించి, ఆర్ధిక సాయమందించారు. ఈ కార్యక్రమంలో మామిళ్ళపల్లి కృష్ణయ్య, కొడిమెల అప్పారావు, మాజీ ఎంపిటిసిలు పాలకుర్తి సునీత, మోదుగు పుల్లారావు, వీస్సంపల్లి వెంకటేశ్వరరావు, కూసంపూడి రామారావు, శీలపురెడ్డి హరికృష్ణారెడ్డి, దొడ్డా శంకర్‌రావు, పాలకుర్తి రాజు, గుర్రాల సురేష్, నరేంద్ర, దామోదర్‌రెడ్డి, సూర్యప్రకాష్‌రెడ్డి, దుగ్గిదేవర వెంకటలాల్, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# భారతజాతి ముద్దబిడ్డ అంబేద్కర్

**- ఎంఎల్ఏ డా.మట్టా రాగమయి**
**- శానిటేషన్ వర్కర్స్‌కి నిత్యవసరాలు పంపిణీ**





**ప్రజాపక్షం/సత్తుపల్లి :** బారతజాతి ముద్దుబిడ్డ భారత రాజ్యాంగ నిర్మాత, ఆర్ధిక వేత్త డా. బీఆర్ అంబేద్కర్ అన్నారు సత్తుపల్లి శాసన సభ్యురాలు డా.మట్టా రాగమయి. అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా స్థానిక పోస్టాఫీస్ సెంటర్ వద్ద గల అంబేద్కర్ కాంస్య విగ్రహానికి పూలమాల ఘన నివాళ్ళులర్పించారు ఎంఎల్ఏ డా.మట్టా రాగమయి. అదేవిధంగా స్థానిక మున్సిపల్ కార్యాలయంలో జరిగిన అంబేద్కర్ వర్ధంతి వేడుకలలో పాల్గొని అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి ఘన నివాళ్ళులర్పించారు. అనంతరం మున్సిపాలిటిలోని శానిటేషన్ వర్కర్స్‌కి నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలకు నీతివంతమైన పాలన అందించేందుకు కృషి చేస్తామని, అంబేద్కర్ ఆశయ సాధనలో తమ వంతు పాత్ర పోషిస్తామన్నారు. అందరికి సమాన విద్య, వైద్యం, ఉపాది. రక్షణ, నివాసం, భావ ప్రకటనకు సమ న్యాయం రాజ్యాంగంలో పొందుపరిచిన భారత పిత అంబేద్కర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ దోమ ఆనంద్‌బాబు, పట్టణ అద్యక్షుడు గాదె చెన్నారావు, మండల అద్యక్షుడు శివవేణు, చల్లగుళ్ళ నర్సింహారావు, ఉడతనేని అప్పారావు, కమల్‌పాషా, పింగళి సామ్యేల్, ఎన్ఎస్‌యూఐ నాయకులు, మట్టా చెన్నారావు, టోపి శ్రీను, పల్లె రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పేదలు, కష్టజీవులు, కార్మికుల పార్టీ సిపిఐ

**-ప్రజాబలంతోనే వందేళ్లు మనగలిగాం**
**-పాల్వంచ ప్రాంత సమగ్రాభివృద్ధిపై ఎమ్మెల్యే కూనంనేని ప్రత్యేక శ్రద్ధ**
**-సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె సాబీర్ పాషా**
**-50 కుటుంబాలు సిపిఐలో చేరిక**





**ప్రజాపక్షం/పాల్వంచ టౌన్:** పేద ప్రజలు, కష్టజీవులు, కర్షకులు, కార్మికుల పార్టీ సిపిఐ అని, సుదీర్ఘ పోరాటాలు, త్యాగాలతో నిర్మితమైన ఎర్ర జెండా పార్టీకి ఎదురులేదని, మరో వందేళ్లైనా చెక్కు చెదరకుండా అజేయంగా నిలుస్తుందని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె సాబీర్ పాషా పునరుద్ఘాటించారు. శుక్రవారం స్థానిక పాత పాల్వంచ బొడ్రాయి సెంటర్‌లో జరిగిన సిపిఐ 1వ. 2వ వార్డు శాఖల సమావేశం ఎస్ఏ రెహమాన్ అధ్యక్షతన నిర్వహించారు. అనంతరం రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ బిఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ సిపిఐది వందేళ్ల చరిత్ర అని మరో వందేళ్లైనా చెక్కు చెదరకుండా ప్రజాక్షేత్రంలో మనగలుగుతామన్నారు. నిరంతరం సమరశీల పోరాటాలు సాగిస్తున్న సిపిఐ ఒక ప్రాంతానికో, ఒక వర్గానికో పరిమితమైన పార్టీ కాదని స్పష్టం చేశారు. ప్రజలకు సేవలందించేందుకు పురుడుపోసుకున్న పార్టీకి ప్రతినిధులుగా పని చేయడం అదృష్టంగా కార్యకర్తలు భావించాలన్నారు. కొత్తగూడెం నియోజకవర్గంలో సిపిఐకి ఎదురులేదని, ఇది ప్రజలు అందించిన సేవల ఫలితమేనన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం, పార్టీ పటిష్ఠత కోసం శక్తివంచనా లేకుండా కృషి చేస్తున్నాయని, స్థానిక శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు నాయకత్వంలో నియోజకవర్గనికి అన్ని విధాల అభివృద్ధి చేయటానికి ఆయన కృషి చేస్తున్నారని తెలిపారు. డిసెంబర్ 26 నాటికి పార్టీ వందేళ్లు పూర్తి చేసుకుంటున్న సందర్భంలో గ్రామ గ్రామాన వందేళ్ల ఉత్సవాలను ఘనంగా నిర్వహించి పార్టీ చరిత్రను, త్యాగాలను ప్రజలకు వివరించాలని, ప్రతి గ్రామంలో బస్తీలో ఉత్సవాలు ఘనంగా జరిగేలా ప్రణాళిక రూపొందించుకోవాలని పిలుపునిచ్చారు. పాల్వ పాల్వంచకు చెందిన 50 కుటుంబాలు సిపిఐలో చేరాయి. వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం, పట్టణ కార్యదర్శి అడుసుమిల్లి సాయిబాబా, మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచందర్‌రావు, జిల్లా సమితి సభ్యులు బండి నాగేశ్వరరావు, ఉప్పుశెట్టి రాహుల్, గుండాల నాగరాజు, వీ పద్మజ, సిపిఐ, ఏఐటియూసి నాయకులు ఎస్‌కె జానీమియా, రాజు, శనగారపు శ్రీనివాసరావు, నరహరి నాగేశ్వరరావు, మాజీ కౌన్సిలర్ చెన్నయ్య, వైవెంకట్రామయ్య, మన్నెం వెంకన్న, ఆవుల సతీష్, జకరయ్య, జ్యోతుల రమేష్, కృష్ణ, కరీం, మస్తాన్, లక్ష్మి, పద్మ, రమ, రహీం పాల్గొన్నారు.

# అంతులేని కథలా రుణమాఫీ అమలు తీరు



**ప్రజాపక్షం/కారేపల్లి:** అదిగో..ఇదిగో అంటూ నాలుగో విడత వరకూ నెట్టుకు వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇప్పటికీ సంపూర్ణంగా రుణమాఫీ చేసేందుకు మాత్రం మనస్సు రాలేదనే వాదనలు వినిపిస్తున్నాయి. ఆగస్టు 15 వరకు మూడు విడతలుగా రుణమాఫీ చేయగా, అప్పటికీ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కనీసం మరో రెండు లక్షలకు పైగా రైతులు రుణమాఫీకి దూరంగా ఉన్నారు. వారంతా మరో విడుతలో మాఫీ అవుతుందని ఎదురుచూస్తునే ఉన్నారు. మూడున్నర నెలల తర్వాత నాలుగో విడుత మాఫీని ప్రకటించినా అందులోనూ మరో 50వేల మంది వరకే మోక్షం కలిగింది. మిగతా వారికి రుణమాఫీ జరుగుతుందా లేదా అన్న సందేహంగా మారింది. అది నుండి రుణమాఫీ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం లబ్దిదారుల సంఖ్యను, వారి కోసం వెచ్చించాల్సిన డబ్బును ఎంత వీలైతే అంత కుదించేందుకు ప్రయత్నిస్తున్నది. పలు రకాల సర్వేల తర్వాత కూడా అందరికీ రుణమాఫీ కాకపోవడంతో రైతులు తీవ్రంగా మండిపడుతున్నారు. మూడు విడుతల అనంతరం రుణమాఫీ కాని వారిలో రేషన్ కార్డు లేని వాళ్లు, ఒకే కుటుంబంలో ఉన్న వ్యక్తులకు రెండు లక్షలకు మించి రుణం ఉన్నవాళ్లు, ఆధార్, బ్యాంక్ అకౌంట్, పట్టాదారు పాస్ పుస్తకం నెంబర్లతోపాటు పేర్లు సరిపోలక పోవడం వంటి సమస్యల వాళ్లు ఉన్న విషయం తెలిసిందే. నిజానికి రుణమాఫీ కాకపోవడానికి 31 కారణాలు ఉన్నాయని స్వయంగా రాష్ట్ర వ్యవసాయ శాఖనే గుర్తించి ప్రభుత్వానికి నివేదించింది. అలాంటి వారంతా రుణమాఫీ కోసం అప్పట్లో రోడ్డెక్కారు. బిఆర్ఎస్, ఇతర విపక్ష నేతలు, రైతు సంఘాల ఆధ్వర్యంలో ఆందోళనలకు దిగారు. దాంతో ప్రభుత్వం తప్పని సరి పరిస్థితుల్లో రుణమాఫీ కాని వారి వివరాల సేకరణ పేరుతో సర్వేకు ఆదేశాలిచ్చింది. ముందుగా రేషన్ కార్డు లేని వారి కుటుంబ నిర్ధారణ కోసం ఫోటోలు దింపుతూ వివరాలు సేకరించింది. సాంకేతిక కారణాల, పేర్లు, అకౌంట్లుల్లో తప్పులు ఉన్న వారి నుండి తగిన ఆధారాలు తీసుకుంది. దాంతో వారంతా నాలుగో విడుత రుణమాఫీపై ఆశలు పెట్టుకున్నారు. తీరా ఐదు రోజుల కిందట వచ్చిన జాబితాలోనూ అతికొద్ది మందికి మాఫీ చేస్తున్నట్లు ప్రకటించడంతో విస్తుపోయారు. ఇందులో ఎక్కువగా రేషన్ కార్డు లేకుండా 2లక్షల వరకు రుణమాఫీ ఉన్న వారికే మాఫీ చేసినట్లుగా జాబితాలు స్పష్టం చేస్తున్నాయి. మరో లక్షన్నర మంది రైతులు ఉమ్మడి జిల్లాలో మరో విడత రుణమాఫీ కోసం ఎదురు చూడక తప్పడం లేదు. సాంకేతిక కారణాలతో పెండింగ్‌లో ఉన్న రూ 30వేలు, 40వేల రుణాలున్న రైతులవి సైతం మాఫీ కాకపోవడం విస్మయం కలిగిస్తున్నది. ఇక రూ 2లక్షలకు పైబడి రుణాలున్న రైతులవి సైతం రూ 2లక్షల వరకు మాఫీ చేస్తామని ప్రభుత్వ పెద్దలు చెప్పారు. వారివి కూడా ఇప్పటికీ పెండింగ్‌లోనే ఉన్నాయి. మూడో విడత అనంతరం రూ 2లక్షలకు పైబడి రుణం ఉన్న రైతులకు అదనంగా ఉన్న అప్పును బ్యాంకులకు చెల్లిస్తే మాఫీ చేస్తామని చెప్పడంతో అప్పట్లోనే చాలా మంది రైతులు అప్పో సోప్పో చేసి డబ్బులు కట్టారు. కానీ ఇలాంటి రైతుల రుణమాఫీ ప్రస్తావన నాలుగో విడతలోనూ ఊసే లేదు. ప్రభుత్వానికి రుణమాఫీ విషయంలో చిత్తశుద్ధి లేకపోవడంతోనే రైతులు ఇబ్బందికి గురవుతున్నారన్నది నిజం. నిజం ఎంత వీలైతే అంత సాగదీయడమే లక్ష్యమన్నట్లుగా ప్రభుత్వ వ్యవహార శైలి కనిపిస్తున్నదని రైతు సంఘాల నాయకులు విమర్శిస్తున్నారు. తిరిగి తిరిగి విసిగి వేశారు. చివరకు రైతులే రుణమాఫీపై ఆశలు వదులుకునేలా చేయడమే ప్రభుత్వ వ్యూహమన్నట్లుగా తెలుస్తున్నది.

# కూసుమంచి పిహెచ్‌సిని సందర్శించిన డిఎంహెచ్‌ఓ

ప్రజాపక్షం ఎఫెక్ట్



**ప్రజాపక్షం/కూసుమంచి:** ప్రజాపక్షం దినపత్రిక కథనం శుక్రవారం నాడు ప్రచురితం కాగా(కూసుమంచి పిహెచ్‌సిలో కిష్కిందకాండ) కథనంపై అదే రోజు వెంటనే ఖమ్మం జిల్లా మెడికల్ ఆఫీసర్ కళావతి భాయ్ స్పందించారు. శుక్రవారం మధ్యాహ్నం కూసుమంచి మండల కేంద్రంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి క్షుణ్ణంగా పరిశీలించారు. ఆరోగ్య కేంద్రంలో జరుగుతున్న అధికారులు, సిబ్బంది మధ్య ఉన్న పలు రకాల తగాదాలు ఇంకా వివిధ విషయాలను పని పద్ధతులు మొదలైన అంశాలు సిబ్బందితో మాట్లాడారు. పల్లెదవాఖాన డబ్బులు పర్మిషన్ లేకుండా డ్రా చేసిన డబ్బులకు సంబంధించి మరి కొద్ది రోజుల్లో స్పష్టత రానున్నది.

## అదనపు గదుల కొరకు రూ కోటి 80లక్షలు



**ప్రజాపక్షం/ఆళ్లపల్లి:** మండల పరిధిలోని అనంతోగు ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలికల ఉన్నత పాఠశాలలో రూ 1 కోటి 80లక్షల అంచనాతో నూతన పాఠశాల అదనపు గదులకు శుక్రవారం ఎంఎల్ఏ పాయం వెంకటేశ్వర్లు ముఖ్యఅతిథిగా హాజరూ, శంకుస్థాపన చేశారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడి పలు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యకు ప్రాధాన్యత ఇస్తూ పెద్దపీట వేసిందని , ఈ పాఠశాలలో తరగతి గదులు భారపడటంతో నూతన అదనపు తరగతి గదులను కొరకు సీఎం రేవంత్‌రెడ్డితో మాట్లాడి రూ 1కోటి80లక్షల నిధులు మంజూరు చేశానని తెలిపారు. ఈకార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, ఉపాధ్యాయులు, ఆళ్లపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాయం నరసింహారావు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, మహిళా నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## మోరంపల్లిబంజర్ ఎస్సీ కాలనీ వేదికగా అంబేద్కర్ వర్ధంతి



**ప్రజాపక్షం/బూర్గంపాడు:** మోరంపల్లిబంజర్ ఎస్సీ కాలనీ వేదికగా ఘనంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి వేడుకలను యూత్ కాంగ్రెస్ జిల్లా సెక్రటరీ పెరుమాళ్ళ అజయ్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా ప్రపంచమే గర్వించేలా భారతదేశ రాజ్యాంగాన్ని రూపొందించిన భారతరత్న బిరుదాంకితులు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో గ్రామ పెద్దలు, అంబేద్కర్ ఆశయ సాధకులు, నాయకులు, అభిమానులు, స్థానిక ఎస్సీ కాలనీ యువత తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శం



**ప్రజాపక్షం/అశ్వాపురం:** భారత రాజ్యాంగ రూపకర్త బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బాబా సాహెడ్ అవార్డు గ్రహీత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జీవితం అందరికీ ఆదర్శనీయమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఓరుగంటి భిక్షమయ్య కొనియాడారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల కేంద్రంలోని కార్యాలయంలో ఆయన ఆధ్వర్యంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాదె కేశవరెడ్డి, ఓరుగంటి రమేష్‌బాబు, యూత్ కాంగరెస్ వైస్ మాజీ ప్రెసిడెంట్ గొల్లపల్లి నరేష్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గురుకులంలో విద్యార్థులచే పనులు



**ప్రజాపక్షం/పాల్వంచ:** మండల పరిధిలోని లక్ష్మీ దేవిపల్లి గ్రామంలో గల బాలుర సాంఘిక సంక్షేమ గురుకులం విద్యార్థులతో గత నాలుగు రోజులు పనులు చేయించడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. జాతీయ రహదారి పక్కనే గురుకులం ఉండటంతో ప్రహరీ గోడ వెంబడి భారీగా పెరిగిన ముళ్లకంపలు, చెట్ల కొమ్మలను తొలగించారు. రోజు ఉదయం నుండి మధ్యహ్న వరకు విద్యార్థులు తరగతులను వదిలి పనులు చేయడం జరుగుతుందనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ఈవిషయంపై ఆశాఖ అధికారులు ఏవిధంగా స్పందిస్తారో వెచ్చి చూడాలి.

## దేశానికి దిశా, నిర్ధేశం చూపించిన మహనీయుడు అంబేద్కర్



**ప్రజాపక్షం–నేలకొండపల్లి :** దేశానికి దిశా, నిర్ధేశం చూపించిన గోప్ప నాయకుడు డాక్టర్.బీ.ఆర్.అంబేద్కర్ అని బీఎస్‌ఐ జిల్లా అధ్యక్షుడు పెద్ద పాక వెంకటేశ్వర్లు అన్నారు. మండలం లోని బైరవునిపల్లి లో అంబేద్కర్ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...అన్ని వర్గాల ప్రజలకు సమాన హక్కులు కల్పిస్తూ రాజకీయ ఎదుగుదలకు రిజర్వేషన్‌లు కల్పించారని అన్నారు. దళితుల అభ్యున్నతి కోసం చేసిన సేవలను కొనియాడారు. ఆయన చేసిన త్యాగాలను పోరాటలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు. మండలం లోని ముజ్జుగూడెం లో అంబేద్కర్ విగ్రహాంకు బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వున్నం బ్రహ్మయ్య నివాళులు అర్పించారు. అనంతరం పార్టీ కార్యాలయంలో కార్యక్రమం ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ డైరెక్టర్ నాగుబండి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయసాధన కోసం పోరాడాలి

**-సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.అయోధ్య**
**-సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ 68వ వర్ధంతి**




**ప్రజాపక్షం/మణుగూరు:** అంబేద్కర్ ఆశయ సాధన కోసం యువత పాటుపడాలని, ఆయన కలలు కన్నా స్వేచ్ఛ సమానత్వం అందరికి అందాలని, దీని కోసం ప్రభుత్వం పాలకులు కృషి చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.అయోధ్య అన్నారు. శుక్రవారం అంబేద్కర్ 68వ వర్ధంతిని సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా సమితి సింగారం గ్రామ పంచాయతీ ఆఫీస్ ముందు ఉన్న అంబేద్కర్ విగ్రహానికి సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.అయోధ్య, మండల కార్యదర్శి జంగం మోహన్ రావులు పూలదండ వేశారు. అనంతరం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1891 ఏప్రిల్ 14న మధ్యప్రదేశ్ రాష్ట్రంలో జన్మించిన అంబేద్కర్ కష్టపడి అనేక ఇబ్బందులు ఎదుర్కొని ఉన్నత చదువులు చదివి, విదేశాలకు వెళ్లి ఎన్నో పట్టాలు పొందినటువంటి మహా గొప్ప వ్యక్తి అని, అంబేద్కర్ 1956 రాజ్యాంగంలో అనేక హక్కులు పొందుపరిచారని, అవి అందరికి సక్రమంగా అందినప్పుడే ఆయన కన్న కలలు నిజమవుతాయనీ వారు అన్నారు. చిన్ననాటి నుండే ఆయన ఎదుర్కొన్నటువంటి అనేక అవమానాలను దృష్టిలో పెట్టుకొని ఉన్నత చదువులు చదువుకొని, చదువుల ద్వారానే దారిద్ర్యాన్ని, ఈ దేశంలో ఉన్నటువంటి అంటరానితనాన్ని , రూపుమాపవచ్చని అందరికీ విద్య ఉండాలని, విద్యఉన్నత శిఖరాలకు చేర్చుతుందని వారు నమ్మారన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి మున్న లక్ష్మీ కుమారి, మండల కార్యదర్శి జంగం మోహన్‌రావు, పట్టణ కార్యదర్శి దుగ్యాల సుధాకర్, జిల్లా సమితి సభ్యులు ఎస్కే సర్వర్, ఏఐటియుసి మణుగూరు మండల కార్యదర్శి గద్దం వెంకటేశ్వర్లు, మహిళా సమైక్య మండల కార్యదర్శి నాగేల్ల నిర్మల, లారీ ఓనర్స్ అసోసియేషన్ కార్యదర్శి సురేందర్ రెడ్డి, నాయకులు తుపుడు శీను, గిరిజన సంఘం మండల కార్యదర్శి వజ్జా వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు కనితి సత్యనారాయణ, ఏఐటియుసి గౌరవఅధ్యక్షులు తోట రమేష్, కోశాధికారి కొత్తపల్లి సీతారాములు, కార్యవర్గ సభ్యులు ఆదర్ల రాములు, ఎస్టి ఉమర్, కన్నెబోయిన ప్రసాద్, మంగి మల్లికార్జున్, బాబురావు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రతిష్టను దెబ్బతీసే విధంగా రేవంత్‌రెడ్డి పాలన

**-ప్రతిపక్షాలపై కక్ష సాధింపు చర్యలు**
**- మీడియా సమావేశంలో ఎంఎల్‌సి తాతా మధు**




**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** తెలంగాణ రాష్ట్ర ప్రతిష్టను దెబ్బతీసేవిధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన సాగిస్తున్నారని ఎంఎల్‌సి, ఖమ్మంజిల్లా బిఆర్‌ఎస్ అధ్యక్షులు తాతా మధుసూదన్ తెలిపారు. ప్రతిపక్షాలపై కక్ష సాధింపు చర్యలకు కాంగ్రెస్ ప్రభుత్వం పాల్పడుతుందని ఆయన ఆరోపించారు. శుక్రవారం బిఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎంఎల్‌సి తాతా మధుసూదన్, మాజీ ఎంఎల్‌ఎ సండ్ర వెంకటవీరయ్య లు మాట్లాడుతూ నాడు ప్రతిపక్షంలో ఉన్న రేవంత్‌రెడ్డి ప్రశ్నించే గొంతుకనవుతానని నేడు అధికారంలోకి రాగానే ప్రశ్నించే ప్రతిపక్ష నాయకులను అణిచి వేస్తున్నారన్నారు. బిఆర్‌ఎస్ నాయకులకు, కార్యకర్తలకు పోలీస్ స్టేషన్లు, కేసులు కొత్తేమి కాదన్నారు. ఈనెల తొమ్మిది నుంచి జరిగే శీతాకాల సమావేశాల్లో అసెంబ్లీ వేదికగా ప్రజా సమస్యలపై గొంతెత్తుతామని వారు తెలిపారు. ఎంఎల్‌ఎ పాడి కౌశిక్‌రెడ్డి, మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు లపై పోలీసులు వ్యవహరించిన తీరు రాష్ట్ర ప్రజలను ఆశ్చర్యపరిచిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి పాలన చేతగాక ప్రతిపక్ష నాయకులపై దుర్మార్గంగా వ్యవహరిస్తుందన్నారు. ముఖ్యమంత్రి హోదాలో రేవంత్‌రెడ్డి మాట్లాడే భాష, తీరును ప్రజలు అసహించుకుంటున్నారని తెలిపారు. అధికారంలోకి రావడానికి 420 హామీలతో ఆరు గ్యారెంటీలతో ప్రజలకు ఆశచూపించన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏమి ఘనత సాధించిందని ప్రజా విజయోత్సవాలను నిర్వహిస్తున్నారని ఆయన ప్రశ్నించారు. తెలంగాణ తల్లి విగ్రహంపై కూడా రాజకీయం చేయడం సిగ్గు చేటన్నారు. ఈ సమావేశంలో మాజీ రాష్ట్ర ఛైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, డిసిసిబి మాజీ ఛైర్మన్ కూరాకుల నాగభూషణం, ఖమ్మం నగర అధ్యక్షులు పగడాల నాగరాజు, బెల్లం వేణుగోపాల్, శీలంశెట్టి వీరభద్రం, డేరంగుల బ్రహ్మయ్య, పగడాల నరేందర్, శేషగిరిరావు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# మణుగూరులో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు



**ప్రజాపక్షం/మణుగూరు రూరల్:** అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా మణుగూరు పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పలువురు పార్టీల నాయకులు, స్థానిక విలేకరులు శుక్రవారం పూలమాలలతో ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు భద్రాచలం మాజీ ఎంపీ మీడియం బాబురావు ముఖ్యఅతిథిగా విచ్చేసి సిపిఎం పార్టీ తరపున అంబేద్కర్ విగ్రహానికి పూలమాలతో నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అతిగా కుల పిశాచి యాక్టివ్‌గా ఉన్న కాలంలో పద్దెనిమిది వందల తొంబై ఒకటి ఏప్రిల్ పదు నాల్గున జన్మించారని అన్నారు. సమానత్వానికి ప్రతీకగా సమాజ మార్గదర్శిగా నిలిచిన వ్యక్తి అంబేద్కర్ అని అన్నారు. ముంబైలోని ఎన్ ఫీల్ స్టోన్ ఏ స్కూలులో చదివేటప్పుడు కుల పిచ్చి ఎంతగా ఉండేదో ఆ రోజే ఆయనకు అర్థమైందని తెలిపారు. ఎన్ని అవమానాలు ఎదురైనా ఎంతమంది ఏమనుకున్నా పంతొమ్మిది వందల ఏడులో మెట్రిక్యులేషన్ చదువు పూర్తి చేశారు. అలాగే పంతొమ్మిది వందల పన్నెండు సంవత్సరంలో ఎకనామిక్స్ అండ్ పొలిటికల్ సైన్స్ లో బొంబాయి యూనివర్సిటీ నుండి డిగ్రీ సాధించారని తెలిపారు. చదువుకు కులము, ఆస్తులు అడ్డం కావని నిరూపించిన మహానుభావుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు. అలాగే పార్టీల నాయకులు, విలేకరులు అంబేద్కర్ జీవిత చరిత్ర గురించి ప్రసంగించారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు, తుడుం దెబ్బ నాయకులు, కాంగ్రెస్ పార్టీ మండల పట్టణ నాయకులు, మణుగూరు కి చెందిన విలేకరులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమం ప్రజాపాలన ప్రభుత్వ లక్ష్యం



**ప్రజాపక్షం/ఆళ్లపల్లి:** అభివృద్ధి సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాపాలన లక్ష్యమని పినపాక నియోజకవర్గ శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై ఏడాది కావస్తున్న సందర్భంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన విజయోత్సవ సంబరాలలో భాగంగా గురువారం ఆళ్లపల్లి మండలంలో నిర్వహించగా ముఖ్య అతిథిగా ఆయన హాజరయ్యారు. ముందుగా కాంగ్రెస్ శ్రేణులు భారీ ఎత్తున బాణసంచ కాల్చి ఘన స్వాగతం పలికారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఏర్పడిన సంవత్సర కాలంలో మహిళలకు పెద్దపీట వేసి అనేక సంక్షేమ పథకాలను అమలు చేసిందని, మహిళలకు ఫ్రీ బస్సు సౌకర్యం, 200 యూనిట్ల ఉచిత కరెంటు, రూ 500లకే గ్యాస్, రైతులకు రూ 2లక్షల రుణమాఫీ పథకాలను అమలు చేసి, ఇందిరమ్మ ఇల్లు, గృహ లక్ష్మీ పథకంలో భాగంగా అర్హులైన ప్రతి మహిళలకు ప్రభుత్వం అందజేస్తుందని, సీఎం రేవంత్‌రెడ్డి ఎన్నికలలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయడం దేశ చరిత్రలోనే సరి కొత్త రికార్డును సృష్టించారని అన్నారు. ఈకార్యక్రమంలో ఆళ్లపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాయం రామ నరసయ్య, మాజీ ఎంపీపీ, మాజీ సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, మహిళ నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఆటోల బంద్

**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ అఖిలపక్ష ఆటో కార్మిక సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆటోల బంద్‌కు శనివారం పిలుపునిచ్చాయి. ఆటో, క్యాబ్ డ్రైవర్లకు ఏడాదికి రూ. 15వేలు, సంక్షేమ బోర్డు ఏర్పాటు, గ్రేటర్ హైదరాబాద్‌లో కొత్త ఆటో పర్మిట్లు, ఓలా, ఉబర్, రాపిడో ద్వారా అక్రమంగా నడుస్తున్న టూవీలర్లను నిషేధించాలని, ఆటో మీటర్ చార్జీలను పెంచాలని, ఆటోలకు థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్‌ను ప్రభుత్వమే చెల్లించాలని, ప్రమాద బీమాను రూ. 10లక్షలకు పెంచి సాధారణ మరణాలకు వర్తింపజేయాలని, కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన 2019 మోటార్ వాహనాల చట్టాన్ని రద్దు చేయాలని తదితర డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ ఆటోల బంద్ నిర్వహించనున్నారు.

# నేడు మంత్రి తుమ్మల పర్యటన

**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శనివారం ఖమ్మంలో పర్యటించనున్నారు. ఉదయం తొమ్మిది గంటలకు సారధి నగర్ మామిళ్లగూడెం మధ్య రైల్వేట్రాక్‌పై నిర్మించిన రైల్వే అండర్ బ్రిడ్జిని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రారంభించనున్నారు. అనంతరం ఖమ్మం నుంచి రోడ్డు మార్గం ద్వారా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మిర్యాలగూడెం వెళ్తారు. నల్గొండ జిల్లా దామరచర్ల, వీర్లపాలెంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో కలిసి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటారు.

# యువజన కాంగ్రెస్ నాయకులకు శుభాకాంక్షలు



**ప్రజాపక్షం/పాల్వంచ టౌన్:** తెలంగాణ యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో పోటీ చేసి ఆన్లైన్ ఓటింగ్ ద్వారా జిల్లా నియోజకవర్గ మండల, పట్టణ స్థాయి వివిధ హోదాలలో ఎన్నికైన యువజన కాంగ్రెస్ నాయకులకు పాల్వంచ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల రంగారావు శుక్రవారం శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాహుల్ గాంధీని దేశ ప్రధాని చేయాలనే ఏకైక లక్ష్యంతో యువజన కాంగ్రెస్ నాయకులు పని చేయాలని, రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీలను పేద ప్రజలకు చేరువగా తీసుకెళ్లాలని, భవిష్యత్‌లో యువకులకే కాంగ్రెస్ పార్టీలో పెద్దపీట వేస్తారని అన్నారు. యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో గెలిచిన కొత్తగూడెం అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ శశినాయక్, జనరల్ సెక్రటరీ జక్కుల రాము, పాల్వంచ వైస్ ప్రెసిడెంట్‌గా ఎన్నికైన సోమిశెట్టి భార్గవ్, వీరమల్ల గణేష్ తదితరులను కండువాలతో అభినందించి, పాల్వంచ పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు, నేను ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని తెలిపారు. ఈకార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ నాయకులు రాము నాయక్, యువజన కాంగ్రెస్ నాయకులు కొమ్మరాజు విజయ్, ఓలపల్లి రాంబాబు, మైనారిటీ కాంగ్రెస్ నాయకులు అబ్దుల్లా, సన్నీ, తరుణ్, పోచమళ్ళ నగేష్, ముత్యాల ఆశీర్వాదం తదితరులు పాల్గొన్నారు.

# మధిరలో అంబేద్కర్ వర్ధంతి



**ప్రజాపక్షం/ మధిర :** భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బిఆర్.అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా పలు ప్రభుత్వ కార్యాలయాలు, పార్టీ కార్యాలయాల్లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన వర్ధంతి కార్యక్రమంలో డిప్యూటీ సిఎం మల్లు భట్టివిక్రమార్క సతీమణి మల్లు నందిని హాజరై అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత భారతదేశ ఔన్నత్యాన్ని, ప్రజాస్వామ్య స్ఫూర్తిని విశ్వవ్యాపితం చేసిన మహోన్నత వ్యక్తి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. ఆయన నిర్మించిన భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని తెలిపారు. ఈకార్యక్రమంలో వివిధశాఖల మండల అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు, సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మహోన్నత వ్యక్తి అంబేద్కర్

**-ఘనంగా అంబేద్కర్ 68వ వర్ధంతి వేడుకలు**



**ప్రజాపక్షం/బూర్గంపాడు :** పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం శ్రమించిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ అని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు అన్నారు. శుక్రవారం సారపాకలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి కార్యక్రమాన్ని మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ భారత రాజ్యాం గ నిర్మాత, భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఏడుగురు సభ్యులతో కూడిన డ్రాఫ్టింగ్ కమిటీ ఛైర్మన్‌గా సుమారు 60 దేశాల రాజ్యాంగాలను పరిశీలించి, 2 సంవత్సరాల 11 నెలల 18 రోజులు శ్రమించి రాజ్యాంగాన్ని తయారు చేశారని అన్నారు. అంటరాని తనం నిర్మూలించడం కోసం, బడుగు బలహీన వర్గాల వారి అభ్యున్నతి కృషి చేశారని కొనియాడారు. ఈకార్యక్రమంలో పినపాక నియోజకవర్గ బి బ్లాక్ అధ్యక్షులు బెల్లంకొండ వాసుదేవరావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కోమటిరెడ్డి మోహన్‌రెడ్డి, ఇంగువా రమేష్, మండల మాజీ పార్టీ అధ్యక్షులు పూలపెల్లి సుధాకర్ రెడ్డి, దేవిరెడ్డి వెంకట్రామిరెడ్డి, దుగ్గెంపూడి వెంకటరెడ్డి, మాదినేని నాగేశ్వరావు, ఎస్‌కే రహీం ఖాన్, డాక్టర్ లాలయ్య, భూక్య లక్ష్మ ణ్, రాయల దుర్గారావు, పాలకుర్తి ప్రభాకర్, శివాల రవికుమార్, పవన్, రామారావు, ఏసు, సాంబశివరావు, సుందరం పాల్గొని నివాళులర్పించారు.

# ఆదివాసీ మహిళల జీవనోపాధికి తోడ్పాటునందించాలి

**- ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి**



**ప్రజాపక్షం/భద్రాచలం :** ఎంతో ఆరోగ్యాని ఇచ్చే ఆదివాసీ మహిళలు తయారు చేస్తున్న వంటకాలను ప్రోత్సహించి వారి జీవనోపాధికి తోడ్పాటునందించాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ అన్నారు. శుక్రవారం నాడు శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం రోడ్‌లోని గోపాల కృష్ణ థియోటర్ ఎదురుగా ఓ శక్తి వారి మల్టీ ప్రొడక్ట్స్ ఐటిడిఏ సహకారంతో నెలకొల్పిన వివిధ రకాల ఆహారపదార్థాల షాపును ఓశక్తి మహిళలతో కలిసి పిఓ ప్రారంభించారు. అనంతరం షాపులోని అవిసెలడ్లు, రాగిలడ్లు, నవ్వుల లడ్లు, గోరిమిఠాయి, చెక్కలు, ఇప్ప పువ్వు, తేనె , ఇతర హొష్టికాహారమైన ఆరోగ్యాన్ని ఇచ్చే తినుబండారాలను ఆయన పరిశీలించారు. అనంతరం పిఓ మాట్లాడుతూ గిరిజన మహిళలు ఇంటి పట్టున ఖాళీగా ఉండకుండా చిన్న తరహా పరిశ్రమలు నెలకొల్పుకుని ఆదివాసీ మహిళలు ఎటువంటి కల్తీ లేకుండా సహజంగా దొరికే జొన్నలు, రాగులు, తేనె, ఇప్పపువ్వు, ఇతర ఆకుకూరలకు సంబంధించిన ఆహార పదార్థాలు వారే సొంతగా తయారు చేసుకుని అమ్మకాలు జరిపి ఆర్థికంగా లబ్ధిపొందాలని అన్నారు. ప్రతీ సోమవారం ఐటిడిఏ కార్యాలయానికి వచ్చే ప్రజలకు, ముఖ్య సందర్భాల్లో స్టాల్స్ ఏర్పాటు చేసి ప్రముఖులకు సరసమైన ధరలకు అమ్మకాలు చేసుకునేందుకు అవకాశం ఇవ్వడం జరిగిందన్నారు. ఎటువంటి కల్తీ లేకుండా వారు సొంతగా తయారు చేసిన ఈ తినుబండారాలు పరతి ఒక్కరు కొనుగోలు చేసి వారి జీవనోపాధికి తోడ్పాటు అందించాలన్నారు. ఆదివాసీ మహిళలు తయారు చేసిన వస్తువులు ఎలాంటి కల్తీలేకుండా ఉంటాయని, ఇంటిల్లిపాది వీటిని తీసుకుని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. దేవస్థానానికి వచ్చే భక్తులు మునగ కారంపొడి, అంబలి, జొన్న జావ, రాగి జావ, కారంపూస, కొబ్బరి లడ్డు, ఘటక అన్నం, రాగి సంగటి పెరస పప్పు పులగం, ఆకుకూర పప్పు, నువ్వుల అరిసెలు అందుబాటులో ఉంటాయని, ఇవే కాక సిఆర్‌పిఎఫ్ బెటాలియన్ వారితో శిక్షణ తీసుకుని సర్ఫ్, క్యాండిల్స్, జెల్ క్యాండిల్స్, ఫినాయిల్ కూడా ఉంటాయని, వాటిని సరసమైన ధరలకు అందిస్తారని చెప్పారు. ఆహారపదార్థాల జాబితాను తయారు చేసి షాపు ముందు ఉంచాలని మహిళా సభ్యులకు పిఓ సూచించారు. ఈ కార్యక్రమంలో ఓంశక్తి మహిళా గ్రూప్ సభ్యులు సుధారాణి, కమల, వసుంధర, విజయదుర్గ, సీతారామలక్ష్మి, అనసూయ, రాజ్యలక్ష్మి, సిహెచ్ కమల, శీలం దుర్గ, వెంకటలక్ష్మి, తిరుపతమ్మ, కృష్ణవేణి, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

# లకావత్ శ్రీను మరణం బాధాకరం



**ప్రజాపక్షం/జూలూరుపాడు:** జూలూరుపాడు మండలం మాచినపేట గ్రామానికి చెందిన సిపిఎం మండల కమిటీ సభ్యులు, గిరిజన సంఘం నాయకులు లకావత్ శ్రీను శుక్రవారం తెల్లవారుజామున గుండెపోటుతో మృతిచెందారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి గుండే పిన్ని వెంకటేశ్వర్లు శ్రీను పార్థీవదేహాన్ని సందర్శించి, ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శ్రీను మరణం బాధాకరమని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పేద ప్రజల పక్షాన ఉండి, నిరంతరం శ్రమించారని, వారి మరణం ఈ ప్రాంత కమ్యూనిస్టు ఉద్యమాలకు తీరని లోటు అని, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి, సంతాపం సిపిఐ మండల సమితి పక్షాన తెలిపారు. నివాళులు అర్పించిన వారిలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి షేక్ చాంద్ పాషా, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి గుగులోత్ వంశీ తదితరులు నివాళులర్పించారు.

# ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి



**ప్రజాపక్షం/జూలూరుపాడు:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా జూలూరుపాడు మండల కేంద్రంలోని హైస్కూల్లో డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి జూలూరుపాడు హైస్కూల్ హెచ్‌ఎం లక్ష్మీనరసయ్య, సిపిఐ మండల కార్యదర్శి గుండే పిన్ని వెంకటేశ్వర్లు పూలమాల వేసి, ఘనమైన నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ బి.ఆర్.అంబేద్కర్ జననం ప్రపంచమే సంతోషించే విధంగా, ప్రపంచ జీవన గమనానికి వెలుగు నింపిన మహనీయుడనిగా, ప్రపంచ మానవాళికి ఆదర్శప్రాయులని తెలిపారు. భారత రాజ్యాంగ ఫలాలు అందరికీ, క్రింది స్థాయి, అట్టడుగు వర్గాలకు అందించానికి కృషి చేసిన వారే డా.బి.ఆర్.అంబేద్కర్ అని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు మద్దిశెట్టి శ్రీనివాసరావు, సిపిఐ మండల సహాయ కార్యదర్శి షేక్ చాంద్ పాషా, ఏఐటీయూసీ నాయకులు గార్లపాటి శివకృష్ణ, గార్లపాటి వీరభద్రం, ఎస్కే బుడెన్ పాషా, శివ, నరసింహారావు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ వర్ధంతి



**ప్రజాపక్షం/భద్రాచలం :** భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి స్థానిక బిఇడి కళాశాల్లో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి ప్రిన్సిపల్ వీరునాయక్ పూల మాలలు వేసి నివాళ్లర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ వర్ధంతిని ప్రతీ ఏటా మహాపరినిర్వాన్ దివస్‌గా జరుపుకుంటారని చెప్పారు. దేశంలోని అనగారిన వర్గాల ఆర్థిక, సామాజిక సాధికారితకు అంబేద్కర్ చివరి వరకూ పోరాటం చేశారన్నారు. రాజ్యాంగ పరిషత్ సభ్యునిగా అంబేద్కర్ విశేష కృషి చేసి రాజ్యాంగ రచన చేయడం ఆయన జీవితంలో విశేష ఘట్టం అన్నారు. స్వతంత్ర భారత తొలి న్యాయశాఖామంత్రి, ధర్మశాస్త్ర పండితుడు, జాతీయోధ్యమ దళిత నాయకుడు అంబేద్కర్ అన్నారు. మారుమూల గిరిజన విద్యార్థులు ఇంతటి ఉత్తమ ఉపాధ్యాయ విద్య పొందేందుకు రాజ్యాంగం ద్వారా కలిగిన అవకాశమే అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

**బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ...**

బిఆర్ఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం అంబేద్కర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ సెంటర్‌లోని విగ్రహానికి పూల మాలలు వేసి నివాళ్లర్పించారు. అనంతరం నియోజకవర్గ నాయకులు మానె రామకృష్ణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సచివాలయం వద్ద 156 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసిన ఘనత కేసిఆర్‌కే దక్కుతుందన్నారు. అంబేద్కర్ ఆశయాలను, కన్న కలలను గత పదేళ్లలో తెలంగాణ ప్రజల చేరువ చేసిన మహా నాయకుడు కేసిఆర్ అన్నారు. సబ్బండ వర్గాల వారికి సరైన న్యాయం జరిగిందని, నేటి కాంగ్రెస్ ప్రభుత్వం కల్లబొల్లి మాటలు చెప్పి ప్రజల నట్టేట ముంచుతున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టేందుకు పోరాటాలు నిర్వహిస్తామని చెప్పారు. కార్యక్రమంలో నాయకులు ప్రభోత్ కుమార్, ధనేశ్వరరావు, ప్రేమ్‌కుమార్, నర్సింహులు, కృష్ణ, ఏడుకొండలు, రామకృష్ణ, రమేష్, శ్రీను, బాబి, ప్రదీప్, రవివర్మ, శివ, గణేష్, మధు, రాహుల్ తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా ఎంఆర్‌పిఎస్, మాలమహానాడు ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి నిర్వహించారు.

# పర్పుల్ డిఎస్ఏ సొసైటీ వారి ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు



**ప్రజాపక్షం/వైరా:** పర్పుల్ డిఎస్ఏ సొసైటీ ఆర్గనైజింగ్ కార్యదర్శి, లయన్స్‌క్లబ్ జోన్ చైర్మన్ పెనుగొండ ఉపేంద్రరావు అధ్యక్షతన వైరాలో జరిగిన కార్యక్రమంలో పర్పుల్ డిఎస్ఏ సొసైటీ వైరా వ్యవస్థాపక అధ్యక్షుడు చిత్తలూరు శ్రీనివాసరావు సతీమణి డాక్టర్ నాగసుధ దంపతుల కుమారుడు అకిల్, మిరియంల స్టేజ్ సెలబ్రేషన్స్ పురస్కరించుకొని 110 సేవా కార్యక్రమాలు చేయడం అమెరికాలో స్థిరపడినప్పటికిని సొంత ఊరును గుర్తుంచుకొని తమన మాతృభూమిలో జీవిస్తున్న నిరుపేదలు సహాయం అందించడం అభినందనీయమని వక్తలు కొనియాడారు. చిత్తలూరు శ్రీనివాసరావు మాట్లాడుతూ సంస్థ స్థాపించిన ప్రధాన ఉద్దేశ్యం తమ జీవనోపాధికి ఇబ్బందిపడుతున్న నిరుపేదలకు సహాయం అందించడం తద్వారా వారు భవిష్యత్తుకు చక్కని మార్గం ఏర్పరచుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని, విద్యార్థులకు అవసరమైన రూ.35వేలు విలువ చేసే యూనిఫామ్స్, వైరా ప్రాథమిక పాఠశాలలో 5వ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ప్రతి సంవత్సరం ఇస్తున్న మాదిరిగా రూ.1.15లక్షలు విలువ చేసే బాల వికాస్ ఉపకార వేతనాలు ఆర్థిక సహాయం, వంద మంది విద్యార్థిని, విద్యార్థులకు అవసరమైన వ్రాత సామాగ్రి 14మంది రైతులకు పవర్ స్ప్రేయర్లు, 8 మంది రైతులకు పట్టాలు, 40మంది యువత, వికలాంగులకు కుట్టుమిషన్లు, ముగ్గురు వికలాంగులకు బట్టల షాప్ నిర్వహించుకునేందుకు అవసరమైన సామాగ్రి, 16మంది కిరాణా దుకాణం నిర్వహించుకునేందుకు అవసరమైన సామాగ్రి, నలుగురికి ఫ్యాన్సీ షాపు నిర్వహించుకునేందుకు అవసరమైన సామాగ్రి ఆరుగురు నిరుపేదలకు నిత్యావసర సరుకులు రెండ పాఠశాలలకు టై, బెల్ట్స్ పంపిణీ, నిరుపేద విద్యార్థులు మెడిసిన్ సీటు సాధించిన సందర్భంగా రూ.10వేలు నగదు అందజేయగా మొత్తం రూ.11లక్షలు విలువ చేసే సామాగ్రి పంపిణీ చేసిన ఈ కార్యక్రమంలో సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు చిత్తలూరు శ్రీనివాసరావు, డాక్టర్ నాగసుధ, అకిల్, మిరియం ఉపాధ్యక్షుడులు చౌడవరపు బదరినారాయణ, కార్యదర్శి కవితరాణి, ఆర్గనైజింగ్ కార్యదర్శి పెనుగొండ ఉపేంద్రరావు, ఏబుల్ ఇండియా ప్రతినిధి జోజు, ఖమ్మం స్కిల్ ఫౌండేషన్ డైరెక్టర్ రాంబాబు, సాయికిరణ్, మిట్టపల్లి భాస్కర్, హిమబిందు, సీనియర్ ఉపాధ్యాయులు కృష్ణయ్య, సూరి ఎన్ఆర్ఐ పేరెంట్స్ అసోసియేషన్, డిఎస్ఎఫ్, లయన్స్ సంస్థల సభ్యులు తదితరులు పాల్గొని కాబోయే జంటకు అభినందనలు తెలియజేశారు.

# వైరా వ్యవసాయ మార్కెట్ చైర్మన్‌గా బోళ్ళ గంగారావు..?

**అధికారికంగా ప్రకటన కోసం ఎదురుచూపులు**



**ప్రజాపక్షం/వైరా:** వైరా మున్సిపాలిటీ పరిధిలోని నాల్గో వార్డుకు చెందిన బోళ్ళ గంగారావు వైరా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా దాదాపు ఖరారు అయినట్లు విశ్వసనీయ సమాచారం. అయితే గంగారావును వైరా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా అధికారికంగా ప్రకటించడమే మిగిలిందని తెలుస్తుంది. ఎందుకంటే వైరా, మధిర, ఏన్కూరుతో పాటు పలు మార్కెట్ కమిటీలను అధిష్టానం ఒకేసారి ప్రకటించాలని ఆలోచనలో ఉన్నట్లు సమాచారం. కాంగ్రెస్ పార్టీలో చురుకైన కార్యకర్తగా ఉంటూ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్‌కు అత్యంత స్నేహితుడిగా ఉంటూ తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క ఆదేశాలే శిరోధార్యంగా భావిస్తూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి ధ్యేయంగా ఆది నుంచి పనిచేస్తున్న బోళ్ళ గంగారావు వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్‌కు అత్యంత సన్నిహితులుగా ఉంటూ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిని గెలుపు కోసం ఎనలేని కృషి చేసిన బోళ్ళ గంగారావు వైపే కాంగ్రెస్ పెద్దలు మొగ్గు చూపినట్లు సమాచారం. ఏది ఏమైనా వైరా మండలంలో యాదవ సామాజిక వర్గానికి పెద్ద పీఠ వేస్తూ బోళ్ళ గంగారావును మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ప్రకటిస్తే పార్టీ కూడా మరింత బలపడుతుందని కాంగ్రెస్ పెద్దలు ఉన్నట్లు సమాచారం. ఏది ఏమైనా వైరా మార్కెట్ కమిటీ చైర్మన్‌గా బోళ్ళ గంగారావును అధికారికంగా ప్రకటించడమే మిగిలి ఉందనే ప్రచారం ఇప్పుడు వైరాలో చక్కెర్లు కొడుతుంది.

# ఎమ్మెల్యే కృషితో దొడ్డు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు



**ప్రజాపక్షం/వైరా:** వైరా మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు దాసరి దానియేలు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దాసరి దానియేలు శీలం వెంకటనర్సిరెడ్డి మాట్లాడుతూ వైరార శాసనసభ్యులు మాలోతు రాందాస్‌నాయక్ వ్యవసాయ రంగం పట్ల రైతుల శ్రేయస్సు దృష్టిలో పెట్టుకొని వైరా మండలంలో అదనంగా మూడు దొడ్డు రకం ధాన్యం కొనుగోలు కేంద్రాలు జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శీలం వెంకటనర్సిరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బిడికె.రత్నం, పాలేటి నర్సింహారావు, బోళ్ళ గంగారావు, నర్వనేని అశోక్, మాజీ వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పమ్మి అశోక్, వీరంశెట్టి సీతారాములు, ఏదునూరి శ్రీను(బుజ్జి), వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు తోటకూర గోపి, పమ్మి వెంకయ్య, తేళ్లూరి వీరయ్య, వేల్పుల భరత్ తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం యువతి వివాహానికి రోటరీ ఆర్థికసాయం



**ప్రజాపక్షం/భద్రాచలం :** నిరుపేద ముస్లీం యువతి వివాహానికి రోటరీ క్లబ్ ఆఫ్ భద్రాచలం వారు ఆర్థిక సహాయాన్ని అందించారు. శుక్రవారం చర్ల గ్రామానికి చెందిన తస్లీమ్ ఫర్జాన జమాలుద్దీన్ దంపతుల కుమార్తె రిజ్వాన వివాహానికి సంబంధించి రోటలీక్లబ్ భద్రాచలం రోటరీయన్స్ రూ.18 వేల ఆర్థిక సహాకారం అందించారు. ఈ సందర్భంగా ముస్లీం కుటుంబీకులు రోటరీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దారా బాలాజీ, విద్యా సాగర్, రాంబాబు, అజీమ్, బాలయోగి, నర్సింహారావు, వెంకటస్వామి, రజిని తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

**-కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని**
**-రూ.2.15కోట్ల విలువ చేసే కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు పంపిణీ**
**-సిఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు రూ.40.50లక్షల విలువ చేసే చెక్కులు అందించిన ఎమ్మెల్యే**





**ప్రజాపక్షం/లక్ష్మీ దేవిపల్లి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను పేద వర్గాలు సద్వినియోగం చేసుకొని తమ సమస్యలను పరిష్కరించుకోవాలని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు లబ్ధిదారులకు సూచించారు. కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలోని కొత్తగూడెం మున్సిపాలిటీ, లక్ష్మీ దేవిపల్లి,చుంచుపల్లి, సుజాతనగర్ మండలాలకు చెందిన 215మంది లబ్ధిదారరులు రూ.2.15కోట్లు విలువ చేసే కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను, అదేవిధంగా 110మంది లబ్ధిదారులకు సిఎం రిలీఫ్‌ఫండ్ నుంచి మంజూరైన రూ.40.50లక్షలు విలువ చేసే చెక్కులను శుక్రవారం కొత్తగూడెం క్లబ్‌లో జరిగిన చెక్కుల పంపిణీ కార్యక్రమంలో అందజేశారు. నూతన వధూవరులను శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకం ఆడబిడ్డలు ఉన్న పేద కుటుంబాలకు ఆసరాగా నిలుస్తుందని, ఆడపిల్లలకు వివాహం చేయడం భారంగా మారుతున్న ప్రస్తుత రోజుల్లో ఈ పథకం తల్లిదండ్రులకు ధైర్యాన్ని అందిస్తుందన్నారు. ఎన్నికల వాగ్దానం మేరకు తులం బంగారం పాత, కొత్త లబ్దిదారులకు అందించాలని డిమాండ్ చేశారు. అత్యవసర పరిస్థితిలో వైద్యం చేయించుకున్న తర్వాత అందించే సిఎం రిలీఫ్‌ఫండ్ పరిమితిని ఎత్తివేసి పూర్తిస్థాయిలో చేసిన ఖర్చును అందించాలని కోరారు. కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ అదేవిధంగా సిఎం రిలీఫ్ ఫండ్ దరఖాస్తులో సాంకేతిక సమస్యల వలన చాలా జాప్యం జరుగుతుందని, దీనిని అదిగమించే చర్యలకు ప్రభుత్వం ప్రభుత్వ అధికారులు, ఆసుపత్రి యాజమాన్యాలు పూనుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డివో మధు, తహశీల్దార్‌లు పుల్లయ్య, కృష్ణ, ప్రసాద్, మున్సిపాల్ చైర్‌పర్సన్, కాపు సీతాలక్ష్మి, కమీషనర్ శేషాంజన్‌స్వామి, మాజీ మున్సిపాల్ వైస్ చైర్మన్ షేక్ సాబీర్‌పాషా, సొసైటీ చైర్మన్ హన్మంతరావు, నాయకులు చంద్రగిరి శ్రీనివాసరావు, స్థానిక కౌన్సిలర్ ధర్మరాజు, పలువురు వార్డు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# కాంట్రాక్ట్ కార్మికుల వేతనాల పెంపుకై కృషి చేయాలి

**-సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల వేతనాల పెంపుకై కూనంనేనికి వినతి**
**-జీవో నెంబర్22 గెజిట్ చేసి వేతనాలు పెంచాలి**



**ప్రజాపక్షం/లక్ష్మీ దేవిపల్లి:** శుక్రవారం కొత్తగూడం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుకు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. టియుసిఐపిఎస్‌సి డబ్ల్యూ రీజియన్ అధ్యక్షుడు పెద్దబోయిన సతీష్ మాట్లాడుతూ సింగరేణిలో దశాబ్దాలుగా పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా స్థానిక కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు సమస్యలతో కూడిన వినతి పత్రం ఇవ్వడం జరిగిందని అన్నారు. 9నుండి జరగనున్న అసెంబ్లీ సమావేశాల్లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీ ప్రకారం కాంట్రాక్ట్ కార్మికుల వేతనాల పెంపుదలపై అసెంబ్లీలో ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లడం కోసం కోరడం జరిగింది. కోల్‌బెల్ట్ ప్రాంతంలో ఉన్న ఎమ్మెల్యేలు కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు తీర్చాలని అన్నారు. కార్మికుల దయనీయ పరిస్థితిని అర్ధం చేసుకొని వేతనాలు పెంచే విధంగా ప్రాంతంలో ఉన్న ఎమ్మెల్యేలు అందరూ కూడా తమ గళాన్ని వినిపించి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఒప్పించి వేతనాలు పెంచి వీరి జీవితాలు మెరుగుపడే విధంగా కృషి చేయాలని కోరారు. జీవో నెంబర్22 గెజిట్ చేసి సింగరేణి యాజమాన్యానికి తక్షణమే సర్కులర్ విడుదల చేసేవిధంగా ముఖ్యమంత్రిని ఒప్పించాలని అన్నారు. అలాగే సింగరేణి వ్యాప్తంగా ఉన్న ఖాళీ క్వార్టర్స్‌ను ఇళ్ళు లేని కార్మికులకు కేటాయించే విధంగా చూడాలని కోరుతున్నాం. ఇంకా సింగరేణి వ్యాప్తంగా సులబ్ తోటమాలి బెల్ట్ క్లీనింగ్ ఇతర రంగాల్లో పనిచేస్తున్న కార్మికులకు కనీస సౌకర్యాలు అమలు కావడం లేదని వారికి సౌకర్యాలు అమలయ్యే విధంగా చొరవ చూపాలని కోరుతున్నామని చెప్పారు. సింగరేణి యాజమాన్యం లాభాల వాటా రూ.5వేలు ప్రకటించి ఇచ్చింది కాని అందులో అందరి కార్మికులకు రాలేదని మిగతా కార్మికులకు కూడా ఇచ్చేవిధంగా చూడాలని విన్నవించు వినతిపత్రం అందజేసిన వారిలో టియుసిఐ జిల్లా సహాయ కార్యదర్శి గోపాలరావ్ఫు, నాయకులు ధర్మ రాజశేఖర్ పాల్గొన్నారు.

# వైరా నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యం

**వైరా ఎమ్మెల్యే రాందాస్‌నాయక్**



**ప్రజాపక్షం/కొణిజర్ల :** నన్ను ఓట్లేసి గెలిపించిన వైరా నియోజవర్గ ప్రజల రుణం తీర్చుకునేందుకు గాను నియోజవర్గ అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తానని వైరా నియోజకవర్గ శాసన సబ్యులు మాళోత్ రాందాస్‌నాయక్ అన్నారు. మండల పరిదిలోని పలు గ్రామాల్లో ఆయన విస్తృతంగా పర్యటించి అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రారంబించారు. బోడియా తండా , తుమ్మలపల్లి , సింగరాయపాలెం , సాలెంబంజర , మెకాల కుంట , లక్ష్మీ పురం , గుబ్బగుర్తి , గ్రామాల్లో పర్యటించి సీసీరోడ్డు , సైడ్ డ్రయిన్‌లు , బిటీరోడ్లు పనులకు శంఖుస్థాపన చేశారు. సాలెబంజరలో ఇటీవల గిరిజనులకు పోడుభూముల్లో బోర్లు వేయించుకోవడానికి అనుమతి ఇవ్వాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి మేరకు బోర్లకు అటవీశాఖ అనుమతి ఇవ్వడంతో సదరు రైతులకు కరెంట్ సౌకర్యం కల్పించి ట్రాన్స్‌ఫార్మర్ ను ప్రారంబించారు. ఈసందర్భంగా రైతులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ మాట్లాడుతు నియోజకర్గ వ్యాప్తంగా గెలిచిన మొదటి ఏడాదిలోనే రూ 100 కోట్లతో పలు అభివృద్ధి సంక్షేమ పథకాలు చేపట్టినట్లు తెలిపారు. నియోజకవర్గ కేంద్రంలోని వైరా ప్రాజెక్టు గోదావరి నీళ్ల తీసుకురావడానికి కంకణం కట్టుకుని సీతారామ ప్రాజెక్టు ద్వారా గోదావరి నీటిని ఎన్‌ఎస్‌పి కాల్వకు అనుసంధానం చేసి వైరా ప్రాజెక్టుకు నీళ్ల తీసుకురావడానికి రూ 125 కోట్లతో చేపట్టిన ప్రాజెక్టు 80 శాతం పూర్తయిందన్నారు. మరో నెలరోజుల్లో పనులు పూర్తయి వైరా రిజార్వాయర్‌కు గోదావరి జలాలు వచ్చి చేరుతాయని అన్నారు. వైరా నియోజకవర్గ కేంద్రంలో 100 పడకల ఆసుపత్రికి మంజూరు వచ్చి భవనాల నిర్మాణాలకు రూ 26 కోట్లతో టెండర్ల ప్రక్రియ ముగిసిందన్నారు. నియోజవర్గ వ్యాప్తంగా 5 వేల బోర్లు వేయించడం తనకు జీవితాంతం గుర్తుండిపోయే పని అన్నారు. పంచాయతీరాజ్ శాఖ నుంచి రూ 60 కోట్ల పనులు ఆర్‌అండ్‌బి రూ 10 కోట్ల పనులు పూర్తికాగా మరో రూ 50 కోట్ల ప్రణాళికలు ఉన్నాయన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి రూ 2 లక్షలు రుణమాఫి చేసిన ఘనత తమ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ఈకార్యక్రమంలో మండల కాంగ్రేస్ అధ్యక్షుడు వడ్డే నారాయణరావు , జిల్లా కాంగ్రేస్ నాయకులు సూరంపల్లి రామారావు , మాజీ ఎంపిపి గోసు మధు , జిల్లా మహిళా కాంగ్రేస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య , రాయల పుల్లయ్య, చెరుకుమల్లి రవి , పరికపల్లి శ్రీను, కోసూరి శ్రీను , రాంపూడి రోశయ్య అనుమోలు కృష్ణార్జున్‌రావు , ఏలూరి శ్రీనివాసరావు , తహశీల్దార్ తఫజుల హుస్సేన్ , ఎంపిడీఓ రోజారాణి , పీఆర్‌డి ఈఈ వెంటేశ్వర్లు , ఏఈ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## యూటిఎఫ్ జిల్లా మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

**ప్రజాపక్షం/మణుగూరు రూరల్:** ఆదివారం కొత్తగూడెంలో జరిగే తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఐదవ జిల్లా మహాసభల ఆహ్వాన పత్రికలను మణుగూరు మండల విద్యాశాఖ అధికారి జి స్వర్ణ జ్యోతి ఆవిష్కరించడం జరిగిందని ఆ సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బుల్లు అయిలయ్య, షేక్ మీరా హుస్సేన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మణుగూరు ఎంఈఓ జి.స్వర్ణలత చేతుల మీదుగా మహాసభల పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదివారం కొత్తగూడెంలో జరగనున్న తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఐదవ మహాసభలను జయప్రదం చేయాలని మణుగూరులో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో పిలుపునిచ్చారు. జిల్లా మహాసభలో విద్యారంగం ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కార మార్గాలను, ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేయుటకు తీసుకోవలసిన చర్యలపై చర్చించడం జరుగుతుందని తెలిపారు. అలాగే జిల్లా మహాసభలకు కొత్తగూడెం జిల్లాలోని అన్ని మండలాల నుంచి టీచర్స్ హాజరు కానున్నారని, జిల్లా లోని మండలాల ఉపాధ్యాయులు ఐదవ మహాసభలో పాల్గొని జయప్రదం చేయాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు తోట విజయలక్ష్మి, కోశాధికారి పూనం నాగేశ్వరరావు సంఘ సభ్యులు ఇందిరా, స్వరూపారాణి, పార్వతి, సునీత, వజ్జా కృష్ణమూర్తి, నర్సింగారావు, వెంకటేశ్వర రెడ్డి, కుమార స్వామి తదితరులు పాల్గొన్నారు.

## సండ్ర మతిభ్రమించి మాట్లాడుతున్నాడు..



**ప్రజాపక్షం/పెనుబల్లి:** మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్యవి మతిభ్రమించిన మాటలు అని కాంగ్రెస్ పార్టీ మండల కమిటి నాయకులు ఆరోపించారు. శుక్రవారం మండల పరిధిలోని వియం. బంజర్‌లోని సప్తపది ఫంక్షన్‌హాల్‌లో జరిగిన కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ సమావేశంలో నాయకులు మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఈ రోజు కిష్టారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గురించి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని సత్తుపల్లి ప్రజలు ఆదరిస్తున్నందున తీరు చేసి ఓర్వలేక ఈ మాటలు అన్నారన్నారు. దళితుల ఓట్ల కోసం మీరు ఇప్పుడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ నినాదం ఎత్తుకుంటే కాంగ్రెస్ పార్టీ ఆనాడే దేశ వ్యాప్తంగా ఆయన పేరు ప్రఖ్యాతుల గుర్తించి గౌరవించిందన్నారు. దళితుడిని ముఖ్యమంత్రిని చేస్తానని, దళితులకు మూడెకరాల భూమి ఇస్తామని, దళితులను నమ్మకద్రోహం చేసిందే బీఆర్ఎస్ పార్టీనే అన్నారు. సాటి దళితుడిగా ఏ రోజైన నువ్వు ప్రశ్నించావా? అని ప్రశ్నించారు. మరొకసారి కాంగ్రెస్ పార్టీ పైన అవాక్కులు చవాక్కులు పేలకుండా దమ్ముంటే ప్రజా క్షేత్రంలోకి రండి మీకు ప్రజలే బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సోమరాజు సీతారామారావు, కీసర శ్రీనివాస రెడ్డి, చీకటి రామారావు, పోట్లపల్లి వెంకటేశ్వరరావు, చీకటి నరసింహారావు, బొర్రా కోటేశ్వరరావు, పసుమర్తి విశ్వానాథ్ , వంగా దామోదర్, బుక్కా కృష్ణవేణి, దొంతు మాధవరావు పాల్గొన్నారు.

## శీతాకాలం శోభ



**ప్రజాపక్షం/కల్లూరు:** శీతాకాలం ప్రారంభం కావడంతో చలి ప్రభావంతో విపరీతంగా రావడం వలన కల్లూరు లోని చంద్రుపట్ల రోడ్డు సమీపంలో ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన వారు రెండు ఉన్ని దుస్తుల దుకాణాలు ఏర్పాటు చేశారు. ఈ దుకాణాలు వద్ద ప్రతిరోజు సాయంత్రం చలికాలంలో చలి సమయములో ఉన్ని దుస్తులకు గిరాకీ పెరిగింది. మఫ్లర్లు, స్వెట్టర్లు, మంకీ క్యాప్‌లు, చలి కోట్‌లు కొనుగోలు చేస్తుండడంతో ఆ ప్రాంతం సాయంత్రం వేళ సందడి నెలకొంటుంది. ఇదే సమయంలో వ్యాపారస్తులు ఒక్కోటి 200 నుంచి 1200 వరకు అమ్మకాలు పెంచుతూ తప్పనిసరిగా అవసరం కావడం వలన కొనుగోలు చేసుకుని వెళ్తున్నారు. మండల పరిధిలోని చంద్రుపట్ల, చెన్నూరు, చిన్న కోరుకోండి, పెద్ద కోరుకొండి, బత్తులపల్లి, పేరువంచ తదితర గ్రామీణ ప్రాంతాల వారు మండలం లోని చంద్రుపట్ల రోడ్డు వద్ద కొనుగోలుదారులతో సందడి మొదలైంది. ఇదే అదునుగా అదనపు ధరలతో మండిస్తున్నారు.

## ఆర్థికసాయం అందజేత



**ప్రజాపక్షం/అశ్వాపురం:** మండల పరిధిలోని నెల్లిపాక కల్లు గీత కార్మిక సంఘం సభ్యులు తమ ఔదార్యాన్ని చాటుకున్నారు. నెల్లిపాక కల్లుగీత కార్మిక సంఘం సభ్యులు పర్సబోయిన లక్ష్మయ్య గత కొద్ది రోజుల క్రితం అనారోగ్యం కారణంతో మరణించారు. నెల్లిపాక కల్లుగీత కార్మిక సంఘం తరపున సభ్యులు అందరు కలిసి దశ దిన కర్మలకు లక్ష్మయ్య కుటుంబానికి రూ 10వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈకార్యక్రమంలో నెల్లిపాక కల్లుగీ కార్మిక సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## చదువుతో జీవితాన్ని సార్థకత చేసుకోవాలి



**ప్రజాపక్షం/భద్రాచలం :** ప్రతీ ఒక్క విద్యార్థి ఏకగ్రతతో చదివి అనుకున్న లక్ష్యాలను సాధించి జీవితాన్ని సార్థకత చేసుకోవాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ అన్నారు. శుక్రవారం తన ఛాంబర్‌లో ఇల్లెందు మండలం భూపేష్ నగర్ తండా గ్రామానికి చెందిన వాంక్‌డోత్ వర్షిని జేసిసి మెయిన్స్‌లో 3067ర్యాంకు సాధించి ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని ఎన్ఐటి రాయపూర్‌లో ఇంజనీరింగ్ సీటు సాధించింది. ప్రస్తుతంఆ విద్యార్థి ద్వితీయ సం. మైనింగ్ ఇంజనీరింగ్ చదువుతుండటంతో ఆ విద్యార్థికి ల్యాబ్‌ట్యాప్ ను ఐటిడిఏ నుండి అందజేశారు. ఈ మేరకు పిఓ మాట్లాడాతు ఇంజనీరింగ్‌లో మంచి మార్కులు సాధించి ఉత్తమ విద్యార్థిగా పేరు ప్రఖ్యాతులు సాధించాలని, విద్యార్థి ఉన్నత చదువులకు ఐటిడిఏ ద్వారా ఆర్థిక సహాయం ఆందించేందుకు కృషి చేయనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ పరిపాలనాధికారి రాంబాబు, విద్యార్థి తల్లి భారతి, ఓపిఓ డేవిడ్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.